
ఆదివారం 26 జూలై 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు





గుంతకల్-బళ్లారి మధ్య 3, 4 రైల్వే లైన్లకు కేంద్రం ఆమోదం

సీఎం చంద్రబాబు హర్షం..

మోదీ, అశ్వినీ వైష్ణవ్‌లకు ధన్యవాదాలు

- వివరాలు 3 లో..

## మీ ఆరోగ్యం... మీ బాధ్యత

- సంజీవనిని సద్వినియోగం చేసుకోండి
- ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా ఆగస్టు నుంచి సంజీవని
- ప్రజా సంక్షేమం- అభివృద్ధి కూటమి ప్రభుత్వ బాధ్యత
- గొడ్డలి పార్టీ నేతలు పగటి వేషగాళ్లు
- ఒక్క ఎకరాకూ నీరివ్వలేదు... ఒక్క పరిశ్రమా తేలేదు
- ఆస్పరి బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు



*ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని... ఆగస్టునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మీ ఆరోగ్యం... మీ చేతుల్లో ఉంటుందని... ప్రభుత్వం అందించే సంజీవని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.*

2



## పొగాకు రైతులను ఆదుకోవాలి

- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
- రైతుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం
- సమస్య పరిష్కారానికి బయ్యర్లూ సహకరించాలి
- సీఎంతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు సెక్రటరీ, డైరెక్టర్ల భేటీ
- వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులను రాష్ట్రానికి పంపిన కేంద్రం
- పొగాకు రైతులను ఆదుకునేలా 3 ప్రతిపాదనలు సిద్ధం

3

*రాష్ట్రంలోని పొగాకు రైతులను ఆదుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వంతో సీఎం చంద్రబాబు చేపడుతున్న నిరంతర సంప్రదింపులతో రాష్ట్రంలోని పొగాకు రైతుల సమస్యలపై కేంద్రం దృష్టి సారించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖనుంచి ఆ శాఖ అదనపు సెక్రటరీ నితిన్‌కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్‌ను రాష్ట్రానికి పంపింది. కర్నూలు జిల్లా పర్యటనకు బయలు దేరే ముందు సీఎం చంద్రబాబుతో వీరు భేటీ అయ్యారు.*

## విడతల వారీగా పంటల బీమా ప్రీమియం


- రూ.1900 కోట్ల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- రాష్ట్ర ప్రభుత్వ హామీతో సానుకూలంగా స్పందన
- వైసీపీ హయాంలో పెట్టిన బకాయిలకు మోక్షం
- ఖరీఫ్-2024 నిధులు రైతుల ఖాతాల్లో నేరుగా జమ
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



6

## వెయ్యి ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్

- క్షీణించిన అడవుల పునరుద్ధరణ దిశగా అడుగులు
- 50 శాతం గ్రీన్ కవర్‌కు ఈ కార్యక్రమం కీలకం
- 30 వేల హెక్టార్ల లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధితో పూర్తిచేయాలి
- మొలకలకు రక్షణ కల్పించే బాధ్యత తీసుకోవాలి
- అటవీశాఖ అధికారులతో సమీక్షలో పవన్‌కళ్యాణ్



6



## ఉత్తరాంధ్ర చరిత్ర పుటల్లో విమానాశ్రయం

- ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు చిరస్మరణీయం
- మోదీ సభను సక్సెస్ చేసే బాధ్యత ప్రజానీకానిదే
- 34 నియోజకవర్గాల నుంచి జనసమీకరణకు ఏర్పాట్లు
- 13 వేల మంది థింసా నృత్య కళాకారులతో స్వాగతం
- రూ.8 వేల కోట్లతో బీచ్ కారిడార్‌కు మాస్టర్‌ప్లాన్ రెడీ
- మామిడి, మత్స్య ఉత్పత్తుల ఎగుమతికి కార్గో సదుపాయం
- మీడియా సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- వివరాలు 8 లో..

## బీసీలను మోసం చేసి 'గర్జన' పెడతావా జగన్‌రెడ్డీ?

- ప్రశ్నించిన పాపానికి 74 మందిని హత్య చేశారు
- ఐదేళ్ల పాలనలో ఒక్క బాధితుడినీ పరామర్శించలేదు
- బీసీ సంక్షేమ పథకాలు రద్దు.. నిధులు మళ్లించారు
- వైసీపీపై ధ్వజమెత్తిన ఎక్సైజ్ మంత్రి కొల్లు



6

గోదావరి డెల్టా అవసరాలకు

## సీలేరు జలాలు

- కృష్ణా డెల్టాకు పోలవరం కుడి కాలువ నీరు
- నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు

9





## సింహాచల గిరి ప్రదక్షిణకు పటిష్ట ఏర్పాట్లు


- 5నుంచి 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- మండలాల్లో 221 పాఠశాలలకు 28న సెలవు
- భక్తుల సేవలో 5 వేలమంది ఉద్యోగులు: హోంమంత్రి అనిత

7

## మీ అభిమానానికి కృతజ్ఞుడిని

- జన్మదిన వేడుకలలో నారా రోహిత్ ఆనందం
- బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో 120 ప్యాకెట్ల సేకరణ

10



# మీ ఆరోగ్యం... మీ బాధ్యత





ఆలూరు (చైతన్య రథం): ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని... ఆగస్టునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మీ ఆరోగ్యం... మీ చేతుల్లో ఉంటుందని... ప్రభుత్వం అందించే సంజీవని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు సాంకేతికతను జోడిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న సంజీవని ప్రాజెక్ట్ ప్రత్యేకతలను సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్య, వైద్యం మీదే ప్రతి కుటుంబం అత్యధికంగా ఖర్చు చేస్తున్న పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకునేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించామని సీఎం తెలిపారు. ఆగస్టునుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు కానున్న కార్యక్రమంలో ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి.. కుటుంబ సభ్యులందరికీ అభా హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుంచి రాష్ట్రస్థాయి వరకు మొత్తం ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు.

### ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్.. ఇదే సంజీవని విధానం

ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత చికిత్స ఇవ్వడమే కాదు.. వ్యాధులు రాకముందే గుర్తించడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైనప్పుడు సమర్థవంతమైన వైద్యం అందించడమే సంజీవని లక్ష్యమని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 80 లక్షలమంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు వచ్చాయని.. అలాంటి పరిస్థితులను తగ్గించేందుకు ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు ఆరోగ్యం, బాలల ఆరోగ్య పరీక్షలు, 108 అత్యవసర సేవలు, 104 మొబైల్ మెడికల్ యూనిట్లు, ఈ-ఔషధి, ల్యాబ్ సేవలను ఒకే డిజిటల్ వ్యవస్థలోకి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా

- సంజీవనిని సద్వినియోగం చేసుకోండి
- ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా ఆగస్టు నుంచి సంజీవని
- ప్రజా సంక్షేమం- అభివృద్ధి కూటమి ప్రభుత్వ బాధ్యత
- గొడ్డలి పార్టీ నేతలు పగటి వేషగాళ్లు
- ఒక్క ఎకరాకూ నీరివ్వలేదు... ఒక్క పరిశ్రమా తేలేదు
- ఆస్పరి బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు

ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, డిజిటల్ నర్వ్ సెంటర్లను సంజీవనిలో భాగం చేస్తామన్నారు. సంజీవని సిటిజన్ వెల్‌నెస్ యాప్ ద్వారా ప్రజలు వైద్యుల అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవడంతోపాటు తమ ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేయడం ఒక్కటే సరిపోదని.. ప్రజల్లో కూడా ఆరోగ్య చైతన్యం పెరగాలని సీఎం సూచించారు. మంచి ఆహారం, యోగా, ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన కుటుంబం.. ఆరోగ్యవంతమైన గ్రామం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

### సంక్షేమం నుంచి సౌర విద్యుత్ వరకు.. ప్రతీ కుటుంబానికి అండగా ప్రభుత్వం

ప్రజారోగ్యంతోపాటు సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతి నెలా 1న పెన్షన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని.. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి మద్దతు, స్త్రీశక్తి ద్వారా మహిళల సాధికారత, దీపం-2.0 ద్వారా గ్యాస్ సబ్సిడీ, ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూరికార్డుల్లో గందరగోళం సృష్టించి వివాదాలకు కారణమయ్యారని సీఎం విమర్శించారు. రీసర్వే ద్వారా అన్ని భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరుస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా 9న పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి రీసర్వే పూర్తి చేస్తామని వెల్లడించారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. హీరో మోటార్స్, ఎల్‌జీ, దాల్మియావంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని.. రూ.లక్ష కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కర్నూలు-బళ్లారి రైల్వే లైన్‌కు కేంద్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు.

### వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిన నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జల ధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు పెట్టలేదని.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. ఒక్క ఎకరాకు కొత్తగా నీళ్లు ఇవ్వలేదని.. ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. డ్రిప్ సబ్సిడీలు ఎత్తేసినవారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెడుతుంటే గత పాలకులు సహించలేక పోయారని... గత పాలకులు రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ నేతలను.. వారు చేసే మోసపూరిత రాజకీయాలను విశ్వసించ వద్దని ముఖ్యమంత్రి కోరారు.

### పరదాలు కట్టడం లేదు... చెట్లు నరకడం లేదు

సంజీవని కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ అనంతరం అదే వేదికనుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించారు. మంచి పనితీరు కనపరిచిన అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుని పనిచేస్తున్నామని క్షేత్రస్థాయి వరకూ అంతా సమర్థంగా పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలమని అన్నారు. ఇప్పటి వరకు తాను 50 బహిరంగ సభల్లో ఇదే విధంగా అధికారులు, ఉద్యోగుల పనితీరును ప్రజలకు వివరించానని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికార యంత్రాంగంతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫొటో దిగారు. కర్నూలు జిల్లాలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో వినతిపత్రాలు ఇచ్చేందుకు కొందరు ప్రయత్నించటంతో సభ ముగిసిన అనంతరం వాటిని తీసుకుంటానని సీఎం వారికి వివరించారు. తాను ప్రజలందరినీ కలుస్తానని.. గత పాలకుల లాగా పరదాలు కట్టుకుని తిరగటం లేదని, చెట్లను నరికించి సమావేశాలు పెట్టటం లేదని సీఎం వ్యాఖ్యానించారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని.. ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే ప్రతి నెలా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటూ... వాటికి పరిష్కారంగా ప్రజా విధానాలు రూపొందిస్తున్నామని సీఎం వెల్లడించారు. సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి పార్టీల నేతలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# పొగాకు రైతులను ఆదుకోవాలి

- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
- రైతుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం
- సమస్య పరిష్కారానికి బయ్యర్లూ సహకరించాలి
- సీఎంతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు సెక్రటరీ, డైరెక్టర్ల భేటీ
- వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులను రాష్ట్రానికి పంపిన కేంద్రం
- పొగాకు రైతులను ఆదుకునేలా 3 ప్రతిపాదనలు సిద్ధం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని పొగాకు రైతులను ఆదుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వంతో సీఎం చంద్రబాబు చేపడుతున్న నిరంతర సంప్రదింపులతో రాష్ట్రంలోని పొగాకు రైతుల సమస్యలపై కేంద్రం దృష్టి సారించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖనుంచి ఆ శాఖ అదనపు సెక్రటరీ నితిన్‌కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్‌ను రాష్ట్రానికి పంపింది. కర్నూలు జిల్లా పర్యటనకు బయలు దేరే ముందు



సీఎం చంద్రబాబుతో వీరు భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టుబాకో బోర్డు ప్రతినిధులు భేటీలో పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేలా సిద్ధం చేసిన మూడు ప్రతిపాదనలపై సీఎంతో కేంద్ర ప్రతినిధులు చర్చించారు. వడ్డీ లేకుండా వర్కింగ్ క్యాపిటల్ రుణాల జారీ, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీవంటి ప్రతిపాదనలను రూపొందించారు. ప్రతిపాదనలపై పూర్తిస్థాయిలో చర్చించాలని... ఏ నిర్ణయం తీసుకున్నా పొగాకు రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇదే సయయంలో ప్రతేడాది పొగాకు రంగంలో ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, షార్ట్ టర్మ్, మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ వ్యూహాలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. కేంద్రం వైపునుంచి ఏమేరకు సాయం అందించగలరు... రాష్ట్ర ప్రభుత్వం వైపునుంచి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించి తుది నిర్ణయానికి రావాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఇలా అందరూ స్టేక్‌హోల్డర్లేనని, అందరి బాధ్యతతోనే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌వంటి అంశాలను కూడా దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పంటను ఒకటి, రెండేళ్లు నిల్వ ఉంచే అవకాశాలున్నాయా..? ధరలు స్థిరపడిన తర్వాత విక్రయించుకోవచ్చా? అనే అంశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. లో, మీడియం, హై గ్రేడ్ పొగాకును మార్కెట్‌లో ఎలా విక్రయించాలనే దానిపైనా ట్రేడర్లతో మాట్లాడి ఓ కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. పొగాకు రంగంలో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థ అవసరమన్నారు. సమస్యకు పరిష్కారం చూపే క్రమంలో రైతుల ప్రయోజనాలకు హై ప్రయార్టీ ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇదే సమయంలో ట్రేడర్ల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఓ నిర్ణయానికి వస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చక్కటి విధానాన్ని రూపొందించవచ్చని సీఎం సూచించారు. ఈమేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లీడ్ తీసుకుని చర్చలను కొనసాగించాలని సూచించిన ముఖ్యమంత్రి.. కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరారు. సమావేశం సందర్భంగా మంత్రులు గొట్టిపాటి, డీబీవీ స్వామి, అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా సహా నరసరావుపేట, రాజానగరం, పోలవరం నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రేడర్లతో కేంద్రం సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే సమావేశానికి వర్చువల్‌గా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు.

### ట్రేడర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు

సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరిన అనంతరం పలువురు ముఖ్యమైన పొగాకు బయ్యర్లతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్‌గా సమావేశమయ్యారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే టుబాకో బోర్డు ముందుకు వచ్చాయని.. రైతులకు మేలు చేసేలా బయ్యర్లు కూడా ఓ అడుగు ముందుకు వేయాలని పెమ్మసాని సూచించారు. రైతులు నష్టపోకుండా ట్రేడర్ల వైపునుంచి ఏమేం చేయగలరోననే అంశాన్ని చర్చించుకుని మంచి ప్రతిపాదనలతో రావాలని కోరారు. సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

---

## గుంతకల్-బళ్లారి మధ్య 3, 4 రైల్వే లైన్లకు కేంద్రం ఆమోదం

**సీఎం చంద్రబాబు హర్షం..**

**మోదీ, అశ్వినీ వైష్ణవ్‌లకు ధన్యవాదాలు**

అమరావతి (చైతన్య రథం): గుంతకల్-బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రూ. 1,264 కోట్ల భారీ పెట్టుబడితో ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. మొత్తం పెట్టుబడిలో ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు రూ. 600 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో దేశంలోనే కీలకమైన 'తూర్పు-పడమర' రైల్వే కారిడార్ మరింత బలోపేతం కానుంది. ఈ రైల్వే లైన్లవల్ల రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా ప్రాంతాల మధ్య కనెక్టివిటీ గణనీయంగా పెరగనుంది. కొత్త రైల్వే లైన్ల ద్వారా పారిశ్రామిక వృద్ధి పెరిగి, సరికొత్త ఆర్థిక అవకాశాలు అందివస్తాయి. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభించనుంది. రైల్వే నెట్‌వర్క్‌పై రద్దీ తగ్గి ప్రయాణికులు, సరుకు రవాణా మరింత వేగవంతం కానుంది. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని లక్షలాది మందికి భారీ లబ్ధి చేకూరనుంది. వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తూ ఏపీ అభివృద్ధికి మద్దతిస్తున్న కేంద్రానికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

---

# రైతులతో గొడ్డలి పార్టీ చెలగాటం

- టమాటా ధరలపై తప్పుడు ప్రచారమా?
- గణాంకాలను వక్రీకరించడం సిగ్గుచేటు
- మార్కెట్ పరిస్థితులపై నిరంతరం సమీక్ష
- జూలై 5 నుంచి 261 టన్నుల కొనుగోలు
- రైతుబజార్లలో నో లాస్ విధానంలో విక్రయాలు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి(చైతన్యరథం): టమాటా ధరలపై వాస్తవ పరిస్థితు లను తెలుసుకోకుండా రైతులకు కిలోకు కేవలం రూ.2 మాత్రమే లభిస్తోందంటూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేయడం బాధ్య తారాహిత్యమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో టమాటా సగటు ధర కిలోకు రూ. 10.55గా ఉందని, అన్నమయ్య జిల్లాలో రూ. 10.58, మదనపల్లె మార్కెట్‌లో రూ. 11గా ధర నమోద వుతోందని చెప్పారు. నిన్నటి మార్కెట్ ధరలను పరిశీలిస్తే వివిధ మార్కెట్లలో కనిష్ఠంగా రూ.6 నుంచి గరిష్ఠంగా రూ.16 వరకు ధరలు ఉన్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా టమాటా రైతులకు కిలోకు కేవలం రూ.2 మాత్రమే లభిస్తోందని చెప్పడం వాస్తవ విరుద్ధమన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చడంతో పాటు మార్కెట్‌లో సరఫరా, డిమాండ్‌ను సమతుల్యం చేసేందుక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జూలై నెలలో మార్కెట్లకు రోజువారీగా సగటున 5,000 నుంచి 5,500 మెట్రిక్ టన్నుల టమాటా వస్తుండగా, శుక్రవారం వివిధ మార్కెట్లకు సుమారు 6,000 నుంచి 7,000 మెట్రిక్ టన్నుల వరకు వచ్చాయని తెలిపారు. 12,225 మెట్రిక్ టన్నుల టమాటా నమోదయ్యాయని, రాప్తాడు మార్కెట్‌లో భారీ స్థాయిలో లావాదేవీలు జరిగాయని ప్రచారం చేయడం కూడా వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాప్తాడు మార్కెట్‌లో టమాటా రాకలే నమోదు కాలేదని తెలిపారు. గత రెండేళ్లలో మొత్తం సీజన్‌లో టమాటా ధరలు కిలోకు రూ.3 నుంచి రూ.6 మధ్యే ఉన్నాయంటూ చేస్తున్న ప్రచారం కూడా వాస్తవాలను వక్రీక రించేదేనని మండిపడ్డారు. 2024, 2025 సంవత్సరాల్లో పలు నెలల్లో టమా టా ధరలు ఈ స్థాయికి మించి గణనీయంగా నమోదయ్యాయని వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపడుతున్న మార్కెట్ జోక్య చర్యల్లో భాగంగా ఈ ఏడాది జూలై 5 నుంచి ఇప్పటివరకు సుమారు 261 టన్నుల టమాటాను సేకరించినట్లు తెలిపారు.

సేకరించిన టమాటాలను రాష్ట్రంలోని రైతు బజార్లలో 'నో లాస్-నో ప్రాఫిట్' విధానంలో వినియోగదారులకు అందు బాటులో ఉంచుతున్నామని చెప్పారు.

చైతన్యరథం

## ఆస్పరి పీహెచ్‌సీలో

# సంజీవని ప్రాజెక్టు పనితీరు పరిశీలన




- **టెలీమెడిసిన్‌తో హైరిస్క్ ప్రసవం సక్సెస్...**
- **ఆస్పరి పీహెచ్‌సీ వైద్యులను అభినందించిన ముఖ్యమంత్రి**

ఆలూరు (చైతన్య రథం): ఆలూరు నియోజక వర్గంలోని ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరెటివ్ విధానంలో భాగంగా సంజీవని ప్రాజెక్టు అమలుపై వైద్యులనుంచి ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా అనుసంధానించి ఆరోగ్య సంరక్షణ అందించే విధానాన్ని పరిశీలించిన సీఎం, డిజిటల్ సాంకేతికత ద్వారా సమాచార మార్పిడి, ఫాలోఅప్, వ్యాధుల గుర్తింపు, కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల భాగస్వామ్యంవంటి అంశాలపై ఆరా తీశారు. సంజీవని ప్రాజెక్టుకు ముందు, అమలు తర్వాత వచ్చిన మార్పుల గురించి కూడా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్పెషలిస్ట్ వైద్యుల సాయంతో టెలీమెడిసిన్ వ్యవస్థ ద్వారా హైరిస్క్ ప్రసవాన్ని పీహెచ్‌సీ స్థాయిలోనే విజయవంతంగా చేసినట్టు వైద్యాధికారులు సీఎంకు వివరించారు. సకాలంలో నిర్ణయం తీసుకుని ఓ గర్భిణికి విజయవంతంగా ప్రసవం చేయించిన వైద్యులను ముఖ్యమంత్రి అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొందరు దంపతులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వారి పిల్లలను ఆప్యాయంగా ఎత్తుకుని, మహిళల ఆరోగ్య సంరక్షణపై పీహెచ్‌సీలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో తమకు అందిన వైద్య సేవలు, హెల్త్ ఫాలోఅప్ గురించి మహిళలు సీఎంకు వివరించారు. వ్యాధుల ట్రాకింగ్, వైద్య పరీక్షల రిమైండర్లు, హెల్త్ రిపోర్టుల గురించి అధికారులు సీఎంకు వివరించారు. సంజీవని ప్రాజెక్టును పటిష్టంగా అమలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.













కర్నూలు జిల్లాలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.



సంజీవని కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరికి చేరుకున్న ముఖ్యమంత్రి  చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు, జిల్లా అధికారులు.







కర్నూలు జిల్లా ఆస్పరి సంజీవని బహిరంగ సభ వద్ద ప్రజలనుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. బాధితుల సమస్యల్ని విని అర్జీలు స్వీకరించిన సీఎం చంద్రబాబు.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.















# బీసీలను మోసం చేసి బీసీ గర్జన పెడతావా జగన్‌రెడ్డి?

- ప్రశ్నించిన పాపానికి 74 మందిని హత్య చేశారు
- ఐదేళ్ల పాలనలో ఒక్క బాధితుడిని పరామర్శించలేదు
- బీసీ సంక్షేమ పథకాలు రద్దు.. నిధులు మళ్లించారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో బీసీలను మోసం చేసిన జగన్.. ఇప్పుడు బీసీ గర్జన ఎలా నిర్వహిస్తారని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రశ్నించిన పాపానికి వైసీపీ నేతలు అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి 74మంది బీసీలను హత్య చేశారు.వైవీ సుబ్బారెడ్డి ముందు మోకరిల్లి బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నేడు బీసీ గర్జనగురించి మాట్లాడటం సిగ్గుచేటు.ఐదేళ్ల పాలనలో బీసీలపై జరిగిన దాడులకు స్పందించి ఒక్క బాధితుడిని కూడా జగన్ పరామర్శించలేదు. బీసీల సంక్షేమానికి చెందిన రూ.75వేల కోట్ల నిధులను దారిమళ్లించి, 34పథకాలను రద్దు చేశారు. రాష్ట్రంలో ఉన్న అనేక వర్సిటీల్లో ఒక్క బీసీని కూడా వీసీగా నియమిం చేందుకు జగన్‌ను మనసు రాలేదు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34% నుంచి 24%కి తగ్గించి 16,800 మంది బీసీల రాజకీయ హక్కులను కాలారాశారు. గురుకులాలు, బీసీ హాస్టళ్లను నిర్లక్ష్యం చేయడం, చేనేతలు, మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించారని మండిపడ్డారు.

### దాడులు, హత్యలు జరిగితే ఎందుకు స్పందించలేదు?

వైసీపీ నాయకులు జోగి రమేష్, విడుదల రజని, చెల్లుబోయిన వేణుగోపాల్ వారి హయాంలో బీసీలపై దాడులు, హత్యలు జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. జోగి రమేష్ చేసిన అక్రమాలు, అక్రమ మద్యం వ్యవహారాల వల్ల బలహీన వర్గాలు తలదించుకోవాల్సి వస్తోంది. సీదిరి అప్పలరాజు తన కుమారుడిని కాపాడుకునేందుకు యత్నించారే తప్ప యాదవ సోదరుడిని ఆస్పత్రికి తరలించి కాపాడే ప్రయత్నం చేయలేదు. 18 ఏళ్ల కుర్రాడు ప్రమాదం చేస్తే తప్పు కాదంటూ సమర్థించేలా జగన్‌రెడ్డి వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. సొంత కోడలిని అదనపు కట్నం కోసం చిత్రహింసలు పెడితే ఆ తల్లి పోలీసుస్టేషన్‌లో కంప్లైంట్ చేసింది. ఇది మీ నైజం మీ స్వభావమని మండిపడ్డారు.

### బీసీ సంక్షేమానికి రెండేళ్లలో రూ.50 వేల కోట్లు

బీసీలను 'బ్యాక్‌బోన్ ఆఫ్ ది సొసైటీ'గా గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నారు. బీసీ సంక్షేమానికి రెండేళ్లలోనే రూ.50,001 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నాం. రానున్న ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లతో ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేశాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను తిరిగి 34%కి పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నాం. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల్లో కొత్తగా 10 ఏర్పాటు చేస్తూ అదనంగా 5,000 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాం. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10%, వడ్డెర్లకు క్వారీల కేటాయింపులో 33% రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. చేనేతలకు చేయూత కింద రూ.25 వేల ఆర్థిక సాయం, మగ్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మత్స్యకారులకు రూ.20వేల వేట నిషేధ సాయం అందించడంతో పాటు, బీసీ స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశాం. బీసీ గర్జన పేరుతో కుట్రలు చేసేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోంది. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబు అని ప్రశంసించారు.

## విడతల వారీగా పంటల బీమా ప్రీమియం

- రూ.1900 కోట్ల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- రాష్ట్ర ప్రభుత్వ హామీతో సానుకూలంగా స్పందన
- వైసీపీ హయాంలో పెట్టిన బకాయిలకు మోక్షం
- ఖరీఫ్-2024 నిధులు రైతుల ఖాతాల్లో నేరుగా జమ
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి




అమరావతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.1,900 కోట్ల పంటల బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడతలవారీగా చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హామీ ఇవ్వడంతో ఖరీఫ్–2024 పంటల బీమా బకాయిలను విడుదల చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడిం చారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించి పెండింగ్ బీమా నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లను వివరించడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కేంద్రం నుంచి ఖరీఫ్–2024 పంటల బీమా నిధులు విడుదలైన వెంటనే అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నా యని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకు పోయిన సమస్యలకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతుందని తెలిపారు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి బీమా నిధుల విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వెయ్యి ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్

- క్షీణించిన అడవుల పునరుద్ధరణ దిశగా అడుగులు
- 50 శాతం గ్రీన్ కవర్‌కు ఈ కార్యక్రమం కీలకం
- 30 వేల హెక్టార్ల లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధితో పూర్తిచేయాలి
- మొలకలకు రక్షణ కల్పించే బాధ్యత తీసుకోవాలి
- అటవీశాఖ అధికారులతో సమీక్షలో పవన్‌కళ్యాణ్



మంగళగిరి(చైతన్యరథం): వర్షపాతం, నేలలో తేమ వంటి వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. అడవులు క్షీణించిన ప్రాంతాల్లో సీడ్ బాల్స్ జారవిడిచే కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు మరిన్ని డ్రోన్ల సహాయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అటవీ పునరుద్ధరణ, 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యాల్లో సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమం అత్యంత కీలక ప్రక్రియ అని తెలిపారు. జిల్లాల వారీగా సీడ్ బాల్స్ పంపిణీ, వెదజల్లే కార్యక్రమం, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అటవీశాఖ ఉన్నతాధికారులతో శనివారం మధ్యాహ్నం సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో సీడ్ బాల్స్ వెదజల్లే ప్రక్రియ పూర్తయింది? డ్రోన్ల సాయంతో ఎంత విస్తీర్ణంలో సీడ్ బాల్స్ జారవిడిచారు? తదుపరి లక్ష్యాలు తదితర అంశాలను అధికారులు వివరించారు. ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్లకు పైగా సీడ్ బాల్స్ సిద్ధం చేయగా ఇప్పటి వరకు 63 లక్షలకు పైగా సీడ్ బాల్స్ దాదాపు 6,500 హెక్టార్ల విస్తీర్ణంలో వెదజల్లే ప్రక్రియ పూర్తి చేసినట్టు అధికారులు తెలి పారు. అందులో మానవ వనరుల సాయంతో సుమారు 6 వేల హెక్టార్ల పరిధిలో 59 లక్షల సీడ్ బాల్స్ వెదజల్లినట్టు చెప్పారు. మొట్టమొదటి సారి డ్రోన్ల సాయంతో సుమారు వెయ్యి ఎకరాల్లో అడవుల్లో లోయ ప్రాంతాలకి వెళ్లి సీడ్ బాల్స్ జారవిడిచినట్టు వివరించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల ఆధారంగా చింతూరు, పీటీ ఆత్మకూరు, గిద్దలూరు, మార్కాపురం, వైఎస్ఆర్ కడప డివిజన్లలో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ జారవిడిచే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "ఎల్‌నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు సీడ్ బాల్స్ వెదజల్లే ప్రక్రియకు కొంతమేర ఇబ్బందులు కలిగించ వచ్చు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మాత్రం జాప్యానికి తావు లేకుండా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. మానవ వనరులతో సీడ్ బాల్స్ వెదజల్లిన ప్రాంతా ల్లో మొలకలు వస్తే వాటిని సంరక్షించడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యాల్లో సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం అత్యంత ప్రధానమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎవరూ అలక్ష్యంగా ఉండవద్దు. సీడ్ బాల్స్ చల్లి సరిపుచ్చకుండా, వేడి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో మొక్కల పరిరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాల"న్నారు.

## సర్వేపల్లి కాలువ సుందరీకరణకు చర్యలు

- పురపాలక మంత్రి నారాయణ ఆదేశం
- ఆరణి సత్రంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నెల్లూరు(చైతన్యరథం): ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సర్వేపల్లి కాలువ ఒడ్డున స్థలాన్ని మంత్రి నారాయణ శనివారం పరిశీలించారు. బ్యూటిఫికేషన్‌తో స్థలాన్ని సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. వీఆర్సీలో సైకిళ్ల పంపిణీ ఏర్పాట్లను పర్య వేక్షించిన ఆయన పలు సూచనలు చేశారు. ఆరణి కందప్ప మేస్త్రి సత్రంలో రూ.3.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సత్రం ఈఓ ఉషారాణి, పాలక మండలి చైర్మన్ మహేష్, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులకు ఐడీ కార్డులు అందచేసి మంత్రి నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరణి కందప్ప మేస్త్రీ వంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న ఈ సత్రం లో ప్రజలకు ఉపయోగపడే ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో రూ.14,000 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని వివరించారు. రెండేళ్లలో ప్రతీ ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. రూ.28 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతు న్నాయని, 2029 కల్లా పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, టీడీపీ నేతలు పుట్టా అజయ్, ధర్మవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# సింహాచలం గిరి ప్రదక్షిణకు పటిష్ట ఏర్పాట్లు

- 5 నుంచి 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- మండలాల్లో 221 పాఠశాలలకు 28న సెలవుదినం
- భక్తుల సేవలో 5 వేల మంది ఉద్యోగులు
- ప్రెస్‌మీట్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం(చైతన్యరథం): ఈ నెల 28, 29 తేదీల్లో జరగ నున్న సింహాచలం గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమా వేశం అనంతరం వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావే శంలో వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పాల్గొన్నారు. 32 కిలోమీటర్ల మేర సింహగిరి చుట్టూ జరిగే గిరి ప్రదక్షిణలో 5 నుంచి 6 లక్షల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వివిధ శాఖలకు చెందిన సుమారు 5 వేల మంది ఉద్యోగులు భక్తుల సేవలో నిమగ్నమవుతారని చెప్పారు. ఈ నెల 28న ఉదయం నుంచే భక్తులు తొలిపావంచా వద్ద కొబ్బరి కాయలు కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభించనున్నారని, మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచా నుంచి స్వామివారి రథం బయలు దేరుతుందన్నారు. రద్దీ నియంత్రణకు తొలిపావంచా వద్ద 50 క్యూ లైన్లు, 120 ఇనుప స్టాండ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరిం చారు.

### 28 సహాయ కేంద్రాలు.. ఏడు కంట్రోల్ రూములు

భక్తుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ మార్గంలో 28 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, లైటింగ్, సూచిక బోర్డులు, వైద్య సదుపా యాలు, కార్పెట్ తదితర ఏర్పాట్లు ఉంటాయన్నారు. తొలిపా వంచా, అడవివరం జంక్షన్, హనుమంతవాక, అప్పుఘర్, మాధవధార, ఎన్ఎస్‌టీఎల్ గేట్, పాత గోశాల వద్ద మొత్తం ఏడు ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీ స్, దేవస్థానం, వైద్య ఆరోగ్య, జీవీఎంసీ సిబ్బంది సమన్వయంతో సేవలు అందిస్తారని చెప్పారు.

### 31 వైద్యశిబిరాలు.. నిరంతర తాగునీటి సరఫరా

గిరి ప్రదక్షిణ మార్గంలో 31 వైద్యశిబిరాలు, 22 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. 28, 29 తేదీల్లో మొబైల్ వైద్య బృందాలు, మెట్ల మార్గంలో ప్రత్యేక వైద్య బృందాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కొండపై కూడా అదనపు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు తాగునీటి కొరత లేకుండా మార్గంలో, కొండపై నిరంతర నీటి సరఫరా కల్పిస్తున్నట్లు చెప్పారు. గిరి ప్రదక్షిణ మార్గంలో 115 వాటర్ పాయింట్లు, వాటర్ బబుల్స్, వాటర్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భక్తులకు పంపిణీ చేసే మజ్జిగ, పులిహోర, ఇతర ఆహార పదార్థాల ప్యాకెట్లను ఎప్పటి కప్పుడు తొలగించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియ మిస్తున్నట్లు చెప్పారు. మార్గంలో మొత్తం 595 తాత్కాలిక మరుగు దొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు, దేవస్థానం, జీవీఎంసీ ఆధ్వర్యంలోని శాశ్వత మరుగుదొడ్లను కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

### సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

భక్తుల రద్దీ, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు దిగువ ప్రాంతాల్లో 70 తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొండపై ఇప్పటికే ఉన్న శాశ్వత సీసీ కెమెరాలకు అదనంగా 45 తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. భద్రతా విధుల కోసం పోలీస్ శాఖకు చెంది న 2,700 మంది సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన మొత్తం 5 వేల మంది సిబ్బంది సేవలందించనున్నట్లు చెప్పారు. మార్గమం తటా 40 పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్, తగినంత లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు పైకొండ, దిగువకొండ ప్రాంతాల్లో మొత్తం 192 అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఆర్ఎఫ్ఐడీ ట్యాగింగ్ సదుపాయాన్ని కూడా అం దుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

### ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వివరించారు. హనుమంతవాక, వెంకోజిపాలెం ప్రాంతాల్లో జాతీయ రహదారి దాటే భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 28న ఉదయం 7 గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం వరకు హనుమంతవాక, శొంఠ్యాం, వేపగుంట, గోపాలపట్నం వైపుల నుంచి సింహాచలం వైపు వచ్చే లారీలు, ఇతర భారీ వాహనాల రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. శొంఠ్యాం వైపు నుంచి వచ్చే బస్సులను అడవివరం జంక్షన్ వద్ద నిలిపివేస్తామని, ప్రహ్లాదపురం వైపు నుంచి వచ్చే బస్సులను పెట్రో ల్ బంక్ నుంచి వేపగుంట వైపు మళ్లిస్తామని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను ఆనందపురం నుంచి సబ్బవరం వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. నగరంలోకి వచ్చే వాహనాలు అనకాపల్లి హైవే, లంకెలపాలెం మీదుగా చేరుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ద్విచక్ర వాహనాలు, కార్లు అసకపల్లి వద్ద నుంచి నరవ రహదారి మీదుగా నగరంలోకి వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. నగరం నుంచి బయటకు వెళ్లే వాహనాలు షీలానగర్, గాజువాక, లంకెలపాలెం, అనకాపల్లి హైవే మీదుగా వెళ్లాలని సూచించారు.

### సముద్ర స్నానాల వద్ద 90 మంది నిపుణులైన ఈతగాళ్లు

అప్పుఘర్, జోడుగుళ్లపాలెం వద్ద సముద్ర స్నానాలు చేసే భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మూడు షిఫ్టుల్లో మొత్తం 90 మంది నిపుణులైన ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా భక్తులకు నిరంతరం భద్రతా సూచనలు చేస్తామని వివరించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం ఈ నెల 28న ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు తెలిపారు. 29న తెల్లవా రుజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొండపై నుంచి దిగువకు, దిగువ నుంచి కొండపైకి ప్రత్యేక బస్సు లు నడుస్తాయని చెప్పారు. 29వ తేదీ ఉదయం నుంచి సాయం త్రం వరకు కొండపై నుంచి దిగువకు భక్తులను తరలించేందుకు దేవస్థానం బస్సులతో పాటు 50 ఆర్టీసీ బస్సులను ఉచితంగా నడపనున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంలో నిరంతర వీధి దీపాల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు, అవసరమైన ప్రాం తాల్లో తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గిరి ప్రదక్షిణ మార్గం ప్రభావితమయ్యే గోపాలపట్నం, చినగదిలి, సీత మ్మధార, పెందుర్తి మండలాల పరిధిలోని మార్గానికి సమీపంలో ఉన్న 221 పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 28న స్థానిక సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట




- అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే ఉపేక్షించం
- బీట్ ఆఫీసర్ పాత్రపై నివేదిక అందించాలి
- ఆపరేషన్ అరణ్యపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తా
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

మంగళగిరి(చైతన్యరథం): ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హెచ్చరిం చారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను నిరో ధించేందుకు మరింత కఠినమైన ప్రణాళి కలు రూపొందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ అరణ్య ద్వారా ఎర్రచందనం స్మగ్లింగ్‌ను ఏ విధంగా అరికడుతున్నదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని తెలిపారు. శనివారం, కడప జిల్లా అవధూత కాశినాయన మండల పరిధిలోని వరికుంట్ల గ్రామ సమీపంలోని జ్యోతి గుడి వద్ద రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం అధికారులతో మాట్లాడారు. ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసిన విషయాన్ని అధికారులు తెలిపారు. ఈ ఘటన పూర్వాపరాలను వివరించారు. విచారణలో జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మల్లికార్జునుడు అక్రమ రవాణా ముఠాలకు సహక రిస్తున్నట్లు గుర్తించామని, వెంటనే అతడిని కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్టు వెల్లడించారు. బెంగళూరు, హర్యానా, కోల్‌కతా ప్రాంతాల్లో వీరికి సహకరిస్తున్న మరికొందరు ప్రధాన సూత్రధారు లను గుర్తించినట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆ ప్రధాన సూత్రధారులను పట్టుకోవాలని ఆదేశించారు. బీట్ ఆఫీసర్ పాత్రపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.



# ఉత్తరాంధ్ర చరిత్ర పుటల్లో విమానాశ్రయం

- ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు చిరస్మరణీయం
- మోదీ సభను సక్సెస్ చేసే బాధ్యత ప్రజానీకానిదే
- 34 నియోజకవర్గాల నుంచి జనసమీకరణకు ఏర్పాట్లు
- 13 వేల మంది థింసా నృత్య కళాకారులతో స్వాగతం
- రూ.8 వేల కోట్లతో బీచ్ కారిడార్‌కు మాస్టర్‌ప్లాన్ రెడీ
- మామిడి, మత్స్య ఉత్పత్తుల ఎగుమతికి కార్గో సదుపాయం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం(చైతన్యరథం): భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెల్లదొరలను ఎదిరించిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు పేరు భోగాపురం ఎయిర్ పోర్టుకు పెట్టడంతో ఆయన త్యాగం దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం నేపథ్యంలో శనివారం జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ఎయిర్‌పోర్ట్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఎయిర్‌పోర్ట్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణ క్షరాలతో లిఖించదగిన విమానాశ్రయాన్ని ఆగస్టు 1న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌరవిమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పాల్గొంటున్నట్టు తెలిపారు. అరకు ప్రాంతానికి చెందిన సుమారు 13,000 మంది బాలికలతో ప్రత్యేక థింసా నృత్య ప్రదర్శనతో ప్రధానమంత్రికి స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

### బీచ్ కారిడార్‌కు రూ.8 వేల కోట్లతో మాస్టర్ ప్లాన్

ఈబహిరంగ సభకు ఉత్తరాంధ్రలోని 34నియోజకవర్గాల నుంచి 5 వేల బస్సులతో భారీఎత్తున జనసమీకరణ చేస్తున్నట్టు మంత్రి చెప్పారు.

ఇక విశాఖపట్నం నుంచి విమానాశ్రయానికి ప్రతిపాదించిన 7 కనెక్టివిటీ రహదారులలో ఇప్పటికే 4 పూర్తయ్యాయని.. మిగిలిన 3 రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నట్టు తెలిపారు.కోస్టల్ కారిడార్‌గా ఆరులైన్ల బీచ్‌రహదారిని రూ.8000కోట్లతో అనుసంధానించే మాస్టర్ ప్లాన్ కూడా రెడీ అవుతుందని చెప్పారు. విశాఖ నగరం నుంచి విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికుల కోసం జీఎంఆర్ సంస్థకు 69 మెట్రో బస్సులను కూడా కేటాయించినట్టు వివరించారు.

### ఎర్రబస్సు.. ఎయిర్‌పోర్ట్ అన్న వైసీపీ నేతలు ఇప్పుడేమంటారు?

గతంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై ఎర్రబస్సు వెళ్లని చోట ఎయిర్ పోర్ట్ ఎందుకని వైసీపీ నేతలు వెటకారం చేశారు..ఇప్పుడు చంద్రబాబు ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్టు పూర్తయ్యేలా చేయడంతో వైసీపీ వాళ్ల వద్ద సమాధానం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఈ విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు ఇప్పటికే జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కూడా వారికి ఇచ్చామన్నారు. ఉత్తరాంధ్ర మామిడి, మత్స్య ఉత్పత్తులు ప్రపంచస్థాయికి ఎగుమతి అయ్యేలా కార్గో సదుపాయం కూడా త్వరలోనేరాబోతోందని తెలిపారు. దీని వల్ల అనేకపరిశ్రమలు ఇక్కడకు వచ్చి ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### ఆగస్టు 17 నుంచి పూర్తి సేవలు

ఇక ఈ విమానాశ్రయ పూర్తి సేవలు ఆగస్టు 17 నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. శంషాబాద్ విమానాశ్రయం ఏర్పాటు తర్వాత హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో భోగాపురం ఎయిర్‌పోర్ట్ తర్వాత విజయనగరం జిల్లా కూడా అలాగే అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 2015లో నాడు కేంద్ర విమానయాన మంత్రిగా ఉన్న పూసపాటి అశోక్‌గజపతిరాజు ఈఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం ఎంతో కృషిచేశారని.. ఇప్పుడు ఇది పూర్తికావడంతో ఆయన కల నెరవేరిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి,కళా వెంకట్రావు,ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, జిల్లా టీడీపీ అధ్యక్షులు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, ఎస్పీ దామోదర్ నాయుడు, కూటమి ప్రభుత్వ నేతలు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'తెలుగు మహోత్సవం' వేడుకలు ప్రారంభం

- ఉండవల్లి గుహల సాక్షిగా ఆరంభం
- అలరించిన తెలుగు స్వరాల సంగీత సంబరం
- రచయిత్రులు, కవులకు ప్రశంసాపత్రాలు




విజయవాడ(చైతన్యరథం): తెలుగు భాషా విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో 'తెలుగు మహోత్సవం' రెండురోజుల వేడుకలు గుంటూరు జిల్లా లోని చారిత్రక ఉండవల్లి గుహల వద్ద జూలై 25న అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉండవల్లి గుహల్లో ఉదయం 6.30కు ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గాత్ర విద్యార్థులచే తెలుగు భక్తి, సాహిత్య గీతాలతో సూర్యోదయాన్ని ఆహ్వానిస్తూ "సూర్యో దయ సుప్రభాతం" కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధ, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, ప్రముఖ గజల గాయకుడు గజల్ శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా డీసీపీ కె.జి.బి సరిత, తెలుగు సాహిత్య, సంస్కృతి అకాడమీ చైర్మన్ ఎండీ విల్సన్ (శరత్ చంద్ర) పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ మన మాతృభాష అయిన తెలుగు ప్రాచీనతను, శతాబ్దాల సాహిత్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. యువతలో మాతృభాషాభిమానాన్ని నింపేందుకే చారిత్రక నేపథ్యం ఉన్న ఉండవల్లి గుహల సాక్షిగా ఈ తెలుగు మహో త్సవంగా నిలుస్తుందని తెలిపారు. గద్దె అనురాధ మాట్లాడుతూ తెలుగు కళలు, జానపద మూలాలు, లలిత కళలతో భాషా వైభ వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం శుభపరిణామమని తెలిపారు. మహిళా రచయిత్రులతో ప్రత్యేక సాహిత్య చర్చా వేదిక "ఆమె మాట – అక్షర బాట" జరిగింది.

భవాని దేవి, కుమారి మందలపు హైమావతి, తేళ్ల అరుణ, వసుధా రాణి, సుశీలమ్మ, సింహాద్రి జ్యోతిర్మయి మొల్ల సాహిత్యం నుంచి ఓల్గా సాహిత్యం వరకు ప్రతి కోణంలో మహిళలు ఎలా దారి బాటలో పయనించి లక్ష్యాల వైపు పరుగులు తీస్తూ సాహిత్య విలువలకు స్త్రీ తన వంతు పాత్రను ఏ విధంగా నిర్వహిస్తుందో వివరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ కవులు, సాహిత్యకారులు తెలుగు భాష సాహిత్య ప్రాశస్త్యాన్ని, ఉండవల్లి గుహల వైభవాన్ని అనేక సామాజిక సమస్యల మీద "చెట్టు నీడన చిరుగాలి కవిత్వ గాన కార్యక్రమంలో తమ కవితలను చదివి ఆహుతులను అలరిం చారు. అనంతరం కవులకు సంస్కృతి సమితి చైర్ పర్సన్ పొడపాటి తేజస్విని ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి అమ్మమ్మ కథల ద్వారా పిల్లలకు పంచతంత్ర, నీతి కథలను చెప్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుందరకాండం అంశంలో తోలు బొమ్మ లాట కార్యక్రమం ఆహుతులను ఎంతో అలరించింది. "తెలుగు స్వరాల సంగీత సంబరం" ఆహుతులను ఒలలా డించింది.







# గోదావరి డెల్టా అవసరాలకు సీలేరు జలాలు

- కృష్ణా డెల్టాకు పోలవరం కుడి కాలువ నీరు
- నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలతో మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సీలేరు జలాలను గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా వచ్చే నీటిని తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకే వినియోగించాలని చెప్పారు. గోదావరి సెంట్రల్, ఈస్టర్న్, వెస్టర్న్ డెల్టాల ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా నాచు తొలగించాలి. ఖరీఫ్ పంట పూర్తయ్యే వరకు ఓఅండ్ఎం పనులు కొనసాగిస్తూ రైతులు, సాగునీటి సంఘాల సహకారంతో ఆయకట్టుకు సాగునీటిని అందించాలని ఆదేశించారు. పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా వచ్చే నీటిని దుర్వినియోగం కాకుండా కృష్ణా డెల్టాకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లోని 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ మీటింగ్‌లు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో క్లిష్ట సమయంలో ఇరిగేషన్ శాఖల పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకు అధికారులు అందరూ అందుబాటులో ఉండేలా సెలవులు రద్దు చేస్తున్నాం. కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ రిజర్వాయర్ కు నీళ్లు నిండకుండా వరిసాగు చేస్తే భవిష్యత్‌లో పంట మొత్తం నష్టపోతుంది. పట్టిసీమ నుంచి వచ్చేనీటిని కేవలం తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలి. నాగార్జున సాగర్‌కు ఈ సీజన్‌లో నీరు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటికే భద్రపరచుకోవాలని సూచించారు.

# మై టీడీపీ యాప్‌లో రెండేళ్ల విజయాలు




- సంక్షేమ పాలన, ప్రచారం నమోదుపై అవగాహన
- పార్టీ క్యాడర్‌కు ఆత్మకూరులో మంత్రి ఆనం క్లాస్

ఆత్మకూరు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ శ్రేణులు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆనం ఆధ్వర్యంలో శనివారం డిజిటల్ శిక్షణ నిర్వహించారు. మై టీడీపీ యాప్ వినియోగం, కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాల ప్రచారం, వాటికి సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేసే విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు లబ్ధిదారుల అభిప్రాయాలు, కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ప్రచార వివరాలను మై టీడీపీ యాప్‌లో క్రమబద్ధంగా నమోదు చేయాలని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త యాప్ వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకుని పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో మై టీడీపీ యాప్‌లో లాగిన్ విధానం, సంక్షేమ పథకాల ప్రచార వివరాల అప్‌లోడ్, లబ్ధిదారుల సమాచార నమోదు, కార్యక్రమాల పురోగతి పరిశీలన తదితర అంశాలను డిజిటల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ మండల, గ్రామ స్థాయి పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, ఐటీ విభాగం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎం ఈ బస్సులతో నూతన శకం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- విశాఖలో సింహపురి ఈ బస్సు డిపో పరిశీలన






విశాఖపట్నం(చైతన్యరథం): రవాణా రంగంలో పీఎం ఈ బస్ సేవలతో నూతన శకం మొదలు కానుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో సింహపురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు వంటి నగరాలకు ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని తెలిపారు. పీఎం ఈ బస్ సేవ పథకం కింద ఏర్పాటవుతున్న సింహపురి ఈ-బస్సు డిపోను ఆయన పరిశీలించారు. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ఆధునిక పవర్ రూమ్ సిద్ధం సిద్ధం చేసినట్లు చెప్పారు. పవర్ రూమ్‌తో పాటు సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తి అవుతున్నాయని చెప్పారు. మరో రెండు నుంచి మూడు నెలల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఈ-బస్సులు రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి తొలి దశలో 750 ఈ-బస్సులు రానుండగా అందులో విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. పర్యావరణ హిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు ఆర్టీసీని ప్రైవేట్ పరం కానివ్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయగీత, విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పల నాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు, ఆర్టీసీ ఇంజినీర్లు, డిపో మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఆర్టీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బసవతారకం శత జయంతి వేడుకలు

- ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు
- మనవరాలు నందమూరి రూప

పామర్రు(చైతన్యరథం): కృష్ణా జిల్లా పామర్రు మండలం కొమరవోలులో నందమూరి బసవతారకం శత జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నందమూరి మోహన కృష్ణ, కుటుంబసభ్యులు కొమరవోలులోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించారు. ఆమె జన్మించిన గృహంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయంలో నందమూరి కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించింది. మనవరాలు నందమూరి రూప మాట్లాడుతూ శత జయంతిని పురస్కరించుకొని బసవతారకం, ఎన్టీఆర్ పేరిట ట్రస్టు ప్రారంభించాం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. పేదలకు విద్య, వైద్యం అందించడమే ట్రస్ట్ లక్ష్యం. మొదటిసారి నాయనమ్మ ఊరు రావడం గర్వంగా ఉందని తెలిపారు. మాతృమూర్తి బసవతారకం పుట్టినరోజున స్వగ్రామానికి రావడం సంతోషంగా ఉందని మోహనకృష్ణ పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాద కుటుంబాలకు రూ.2 లక్షలు

## మంత్రి కొల్లు రవీంద్ర ఆర్థిక సాయం

మచిలీపట్నం(చైతన్యరథం): మచిలీపట్నంకు చెందిన ఒడుగు నరేంద్ర, వనమాడి కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంధ్య ఆక్వా లో రోజువారీ పని కోసం వెళుతుండగా లారీ ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. బాధిత కుటుంబాల ఆవేదన తీర్చలేనిది. ప్రయాణ సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. అధికారులు కూడా రోడ్డు ప్రమాదాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, వార్నింగ్ లైట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.



# వైసీపీ హయాంలో భూకబ్జాల పర్వం

- వంక పోరంబోకు దారికీ అక్రమ పట్టాలు
- పొలానికి వెళ్లే దారి మూసివేత
- సబ్-రిజిస్ట్రార్, వీఆర్వో కుమ్మక్కు
- ఫోర్జరీ వేలిముద్రలతో భూమి కాజేసే ప్లాన్
- ప్రజావినతుల్లో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ తాతయ్యబాబు



మంగళగిరి(చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కీపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన సత్యనారా యణరాజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో గత వైసీపీ పాలనలో జరిగిన అన్యాయంపై గోడు వెళ్ల బోసుకున్నారు. తన భూమిని ఆక్రమించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. గత వైసీపీ పాలనలో స్థానిక రెవిన్యూ అధికారులు (మల్కీపురం మాజీ తహశీల్దార్), దేశిరాజు రామరాజు, ఆయన అనుచరుడైన ఒక లాయర్ కలిసి కుమ్మక్కయ్యారు. తన ఆధార్ నంబర్‌ను మార్చివేసి అడంగల్‌లోని పూర్వీకుల సర్వే నెంబర్లను మార్చేసి సబ్-డివిజన్ పేరిట ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ విష యంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరి ష్కరించాలని మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబుకు వినతిపత్రం ఇచ్చారు.

### దారి మూసేశారు.. ఇల్లు వారిదంటున్నారు

అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గుండ్ల చెరువు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ గఫూర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెంబరు 475/2 లో తనకు పిత్రార్జితంగా వచ్చిన 3.26 ఎకరాల భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తన పొలానికి,బోరు వద్దకు వెళ్లే దారిని అడ్డుకుంటున్నారు. గతంలో గాలివీడు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా సర్వే నెంబరు 504లోని వంక పోరంబోకు ద్వారా వెళ్లేందుకు దారిచూపుతూ 'ఎండార్స్‌మెంట్' ఇచ్చారు. ఇటీవల స్థానికులు కొందరు (ఎల్.వెంకటరమణ, ఎల్. ఆదినారాయణ, ఎల్.గుర్రయ్య, ఎల్. పుల్లయ్య, ఎస్.షానూర్ బాషా, ఎస్. షబ్బీర్, ఎస్.ముబారక్) సర్వే నెం.504లోని వంక పోరంబోకును తాము పట్టా చేయించుకున్నామని చెబుతూ దారిని అడ్డుకుంటున్నారు. ఇంటి స్థలాన్ని కూడా పట్టా చేయించుకు న్నామని, ఖాళీ చేయాలని దౌర్జన్యం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### సబ్‌రిజిస్ట్రార్, వీఆర్వో అండతో అక్రమ రిజిస్ట్రేషన్

కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన గుడివాడ మరియమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామంలోని సర్వే నెం.217/11లో 7 సెంట్ల స్థలం ఉంది. పక్కనే ఉన్న పోరంబోకు స్థలంలో నివసించే లాం నాగేశ్వరరావు, గోపమ్మలు స్థలం ఆక్రమణకు పన్నాగం పన్నారు. 1983లోనే నాగేశ్వరరావు తల్లి వీలునామా రాసినట్లుగా ఫోర్జరీ వేలిముద్రలతో నకిలీ పత్రా లు సృష్టించారు. 2022లో లాం గోపమ్మ పేరిట అక్రమంగా గిఫ్ట్ డీడ్ రిజిస్టర్ చేయించుకున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌కు డాక్యుమెంట్ రైటర్ తోట వెంకన్న, సాక్షులు ఎస్.కె.అమీనా, సి.హెచ్.శ్రీకాంత్, అప్పటి గన్నవరం సబ్-రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, నకిలీ పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిన వీఆర్వో కూరెళ్ల జీవన్ బాబులు సహకరించారు. ఈ వివాదం కోర్టు పరిధిలో ఉండగానే, ఆక్రమణదారులు తమ స్థలానికి వెళ్లే దారికి తాటాకు దడి కట్టి రౌడీ మూకలతో దౌర్జన్యానికి దిగారు. ఇంట్లో ఎవరూ లేని సమ యంలో అక్రమంగా ప్రవేశించి రేకుల షెడ్డు నిర్మించారు. దీనిని ప్రశ్నించిన తమ పిల్లలపై బెదిరింపులకు దిగారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.



### కోడలు, ఆమె బంధువులు గెంటేశారు

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జెట్టి సుమతీదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..ఈ నెల 4న తన కోడలు క్రాంతి ప్రియ, ఆమె సోదరుడు కామేశ్వరరావు, అతని భార్య, ఇతర బంధువులు, రౌడీ మూకలతో కలిసి ఇంట్లోంచి బయటకు గెంటివేశారు. దాడి సమయంలో తన వంటిపై ఉన్న రెండు పేటల బంగారు గొలుసు, 6 బంగారు గాజులు, చెవిపోగులు బలవంతంగా లాక్కున్నారు. ఇంట్లో ఉన్న రూ.2 లక్షల నగదును కూడా అక్రమంగా తీసుకున్నారు. ఆస్తిని అక్రమంగా చేజిక్కించుకునే పక్కా ప్రణాళికతోనే తన కుమారుడు కనబడకుండా పోవడంలో కోడలి హస్తం ఉం దనే అనుమానం వ్యక్తం చేశారు. ముందస్తు జాగ్రత్తగానే తన భర్త కనిపించడం లేదని కోడలు పోలీసులకు ఫిర్యాదు చేసి నాటకమా డుతోంది. ఈ దౌర్జన్యంపై ఇప్పటికే ఈ నెల 4న తెనాలి 2వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తనకు ఇంకా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి కబ్జా చేసి ఇళ్లు నిర్మించారు

బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన రెడ్డి వెంకటపతిరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..2020 సంవత్సరంలో ఉప్పుముడి గ్రామానికి చెందిన యార్లగడ్డ రంగారావు వద్ద నుంచి 86 సెంట్ల మాగాణి భూమిని నగదు చెల్లించి ఒప్పందం చేయించుకున్నాను. ఒప్పందం పూర్తయిన తర్వాత ఆ భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో కొంతమంది వ్యక్తులు మోసపూరితంగా తన భూమిలోకి చొరబడి దౌర్జన్యంగా తాత్కాలిక ఇళ్లు నిర్మించారు. భూమిని సర్వే చేసి సరిహద్దులు నిశ్చయించాలని కోరుతూ గతంలో స్థానిక తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశాను. అయితే సదరు ఆక్రమణదారులు రాజకీయ ప్రాబల్యాన్ని ఉపయోగించి అధికారుల సర్వే ప్రక్రియను సైతం అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమి కబ్జా చేసి బెదిరింపులు

వైఎస్సార్ కడప జిల్లా చీమలపెంట గ్రామానికి చెందిన పీర్ల ఓబులేసు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 192/3లో 43 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి నా 43 సెంట్ల వ్యవసా య భూమిని అక్రమంగా కబ్జా చేశాడు. తన భూమిని తనకు ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### వీఆర్వో, సర్వేయర్ అక్రమాలు

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన ఉండ్రాజవరపు జేహుషాపాత్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామంలోని సర్వే నెంబర్ 3.2/బీ1, బీ2లలో ఉన్న 0.69 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. తమ కుటుంబం రాజమండ్రిలో నివాసం ఉండడాన్ని ఆస రాగా చేసుకుని పక్కనే ఉన్న సర్వే నెం.3.2/ఎ (0.18 సెంట్లు) యజమానులు సరిహద్దులను అక్రమంగా మార్చేశారు. తన భూమిలోని 0.20 సెంట్లను అక్రమంగా చాబత్తుల సంపతరావు పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. స్థానిక వీఆర్వోలు, సర్వేయర్ తన కి తెలియకుండా చాబత్తుల రామారావు పేరిట ఆన్‌లైన్ మ్యూటేషన్ ఆమోదించారు. భూమి కొలతల కోసం అప్లై చేస్తే సర్వేయర్ బెదిరించారు. ప్రస్తుతం ఈసీలో తమ భూమి 0.51 సెంట్లకు తగ్గిపోయింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# మీ అభిమానానికి కృతజ్ఞుడిని

- జన్మదిన వేడుకలలో నారా రోహిత్ ఆనందం
- బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో 120 ప్యాకెట్ల సేకరణ



హైదరాబాద్ (చైతన్య రథం): "వందల మంది అభిమానులను ఒకే వేదిక మీదకు తెచ్చి, గతంలో ఎన్నడూ లేనట్లుగా నా జన్మదిన వేడుకలను జీవితాంతం గుర్తుండిపోయేలా చేశారు" అని హీరో నారా రోహిత్ సంతోషం వ్యక్తం చేశారు. తన జన్మదిన వేడుకలను ఈ స్థాయిలో నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణరావు, తాడికొండ సాయికృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమకు తాను ఎప్పుడూ విధేయుడినేనని ప్రకటించుకున్నారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో వందలాది అభిమానుల మధ్య, పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో నారా రోహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాలనుంచి అభిమానులు హైదరాబాద్ చేరుకుని వేడుకల్లో పాల్గొన్నారు. జన్మదిన సందర్భంగా వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ దేవాలయాల్లో నారా రోహిత్ భవిష్యత్తు దేవుడి దీవెనతో నిండాలని అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### రక్తదాన శిబిరంలో 120 ప్యాకెట్ల సేకరణ

జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో 120 ప్యాకెట్ల రక్తాన్ని సేకరించి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌కు అందించారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించి, వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శివానంద సరస్వతి పాల్గొని దీవెనలు అందించారు. సినీ నిర్మాత భరత్ చౌదరి, చెరుకూరి సుధాకర్, వర్మ, కేవీఎస్ రామారావు, ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భరత భూషణ్ తదితరులు హాజరయ్యారు. రాజకీయ నాయకుల్లో తెలంగాణ ఎంపీ ఈటల రాజేంద్ర ప్రసాద్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దండి రమేష్, ఏపీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్, టీడీపీ నాయకుడు పొగాకు జయరాం, పలువురు టీడీపీ అభిమానులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొని నారా రోహిత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# ప్రతి ఇంటికీ కూటమి ప్రభుత్వ విజయాలు

- రెండేళ్ల సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



కొండపి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పిలుపు నిచ్చారు. శనివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం ఐవోసీ సమీపంలోని దామచర్ల సత్య కార్యాలయంలో కొండపి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మంత్రితో పాటు ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడంతోపాటు లబ్ధిదారుల అభిప్రాయాలు, కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ప్రచార వివరాలను మై టీడీపీ యాప్‌లో క్రమబద్ధంగా నమోదు చేయాలని తెలిపారు. కొండపి నియోజకవర్గంలోనే ఈ రెండేళ్లలో రూ. 500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. పొగాకు కొనుగోళ్ల సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

త్వరలోనే పింఛన్లు, నూతన గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గానికి చెందిన మండల, గ్రామ స్థాయి పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీమకు మరో బంపర్ ఆఫర్




**రూ.1,264 కోట్లతో కొత్త రైల్వే లైన్**

**కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదముద్ర**

అమరావతి(చైతన్యరథం): రాయలసీమకు కూటమి ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ కీలకమైన రైల్వే కనెక్టివిటీకి ఆమోదముద్రవేసింది. ఏపీలోని గుంతకల్లు నుంచి కర్ణాటకలోని బళ్లారి వరకు 46 కిలోమీటర్ల మేర 3వ, 4వ అదనపు రైల్వేలైన్లనిర్మాణానికి రూ. 1,264 కోట్ల అంచనా వ్యయాన్ని కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఈ విస్తరణ ప్రాజెక్ట్‌లో భాగంగా వేదవతి నది పై ఏకంగా 762 మీటర్ల భారీ వంతెనతో పాటు పలు ప్రధాన వంతెనల నిర్మాణం చేపట్టను న్నారు. ఈ అదనపు రైల్వే లైన్ల రాకతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మధ్య ప్రయాణికుల రాకపోకలతోపాటు సరకు రవాణాలో విప్ల వాత్మక మార్పులు రానున్నాయి. గుంతకల్లు–బళ్లారి మార్గంలో నిత్యం ఎదురయ్యే రద్దీకి చెక్ పడటంతో పాటు రైళ్ల రాకపోకల వేగం గణనీయంగా పెరగనుంది. ఈ డబుల్ డెవలప్‌మెంట్‌తో ఏటా అదనంగా 1.60 కోట్ల టన్నుల సరకు రవాణా చేసే వెసులు బాటు కలగనుంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సమృద్ధి గా ఉండే ఇనుప ఖనిజం, బొగ్గు, సిమెంట్, సున్నపురాయి, ధాన్యాల రవాణా వేగవంతమై, రీజనల్ ఇండస్ట్రియల్ గ్రోత్‌కు, అలాగే ప్రధాన ఓడరేవులతో పోర్ట్ కనెక్టివిటీకి ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకంగా మారనుంది. కేవలం ఈ ఒక్క రైల్వే విస్తరణ ప్రాజెక్టు ద్వారానే నిర్మాణ దశలో దాదాపు 31 లక్షల పని దినాల ఉపాధి లభించనుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రాయలసీమ ప్రాంత ప్రగతికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం తీసు కున్న ఈ సంచలన నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ వ్యాపార, పారిశ్రా మిక వర్గాలు, స్థానిక ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బటన్ నొక్కుడు.. పబ్లిసిటీ తప్ప

# తల్లులకు జగన్ చేసింది శూన్యం

- ప్రతి తల్లి త్యాగానికి 'తల్లికి వందనం'తో గౌరవం
- విద్యారంగంపై వైసీపీ నేతలు చర్చకు రావాలి
- మహిళా సహకార సంస్థ చైర్‌పర్సన్ పీతల సుజాత



మంగళగిరి(చైతన్యరథం): బటన్ నొక్కుడు పబ్లిసిటీ తప్ప.. తల్లులకు జగన్ చేసింది శూన్యమని ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్ పీతల సుజాత ధ్వజమెత్తారు.మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ 'తల్లికి వందనం' అనేది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ప్రతి తల్లి త్యాగానికి కూటమి ప్రభుత్వం ఇస్తు న్న ఉన్నతమైన గౌరవమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలుచదువుతుంటే అంత మందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తూ 2026–2027 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించి రూ.10,120కోట్లకు పైగా నిధులను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 42,76,802 మంది తల్లుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేయడం ద్వారా దాదాపు 67,47,190 మంది విద్యా ర్థులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్య అందించాలనే సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ దార్శనికతకు ఈ కార్య క్రమం నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠ శాలలు, కాలేజీలను కార్పొరేట్ సంస్థల కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడిం చారు. స్మార్ట్ బోర్డులు, స్మార్ట్ కిచెన్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి అత్యాధు నిక మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఏ కారణం చేతనైనా నిధులు జమకాని వారు ఉంటే, సచివాలయాల గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకుని బ్యాంక్ ఖాతా లేదా చిరునామా తప్పులను ఉచి తంగా సరిచేసుకోవచ్చని, ఎక్కడా మధ్య వర్తులు లేదా పైరవీలకు తావులేదని స్పష్టం చేశారు. ఈఏడాది నుంచి చరిత్ర లో తొలిసారిగా 17,000మంది అంగ న్వాడీ కార్యకర్తల పిల్లలకు, అలాగే రూ.12,000 లోపు ఆదాయం ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' వర్తింపజేస్తున్న ట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో కేవలం 42లక్షల మంది విద్యార్థులకే అమ్మఒడి ఇవ్వగా, కూటమి ప్రభుత్వం వచ్చినతర్వాత ఏకంగా 67లక్షల మంది కి లబ్ధి చేకూరుస్తూ 25లక్షల మందికి అదనంగా న్యాయం చేసిందని గణాంకా లతో సహా వివరించారు. సామాజిక వర్గాల వారీగా బీసీ,ఈడబ్ల్యుఎస్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రతి విద్యార్థికీ అత్యంత పారదర్శకంగా నిధు లు అందించామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో తొలిసారిగా ప్రభుత్వ పాఠ శాలల్లో చదివిన విద్యార్థులు టాపర్లుగా నిలిచి దినపత్రికల మొదటి పేజీల్లో నిల వడం గర్వకారణమన్నారు. సాక్షి నీలి పత్రికలో కూటమి ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఊరు కునేది లేదని,వైసీపీ నాయ కులకు ధైర్యముంటే విద్యా రంగంపై ప్రత్యక్ష చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# మిషన్ శక్తిశాట్ విద్యార్థినికి ఆర్థికసాయం

## మంత్రి కందుల దుర్గేష్ హామీ



అమరావతి(చైతన్యరథం): మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైన కందుల జెస్సీ అనే విద్యార్థినికి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. కందుల జెస్సీకి సెల్‌ఫోన్, విమాన టికెట్లు, వసతి ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో కుడా చైర్మన్ తలాటం సత్య ల్యాప్ టాప్ అందజేయనున్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం జడ్పీ బాలికల ఉన్నత పాఠ శాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని కందుల జెస్సీ నిరూపిం చింది. ప్రపంచంలోనే తొలి ఆల్–గర్ల్స్ లూనార్ క్యూబ్‌శాట్ మిష న్ 'మిషన్ శక్తి శాట్'కు ఎంపికై రికార్డు సృష్టించింది. భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో జెస్సీ చోటు దక్కించుకుని.. ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా నిలిచింది. 108 దేశాల నుంచి సుమారు 12 వేల మంది బాలికలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోగా.. పలు దశల ఎంపిక ప్రక్రియ అనంతరం జెస్సీ తుది జాబితాలో స్థానం సంపాదించింది.

# ఘనంగా నారా రోహిత్ జన్మదిన వేడుకలు

- రక్తదానాలు, సేవా కార్యక్రమాలు
- 'సౌండ్ ఇంజనీర్'ఫస్ట్ లుక్ విడుదల



హైదరాబాద్(చైతన్యరథం): విలక్షణ నటుడు నారా రోహిత్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభి మానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ వంటి సంప్రదాయ వేడుకలతో పాటు సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నంలో నిర్వహించిన భారీ రక్తదాన శిబిరాల్లోఅభిమానులు,యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ మూడు కేంద్రాల్లో కలిపి 329 యూనిట్ల రక్తాన్ని సేకరించి అవసరమైన రోగులకు అందించేందుకు బ్లడ్ బ్యాంకులకు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్,భోజన పొట్లాలు పంపిణీ చేశారు. బస్ స్టాండ్లలో ప్రయా ణికులకు తాగునీరు, మజ్జిగ, పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే అనాథాశ్రమాల్లో చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించి వారికి భోజనం, పండ్లు, స్వీట్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు.

**విభిన్న కథతో 'సౌండ్ ఇంజనీర్'**

జన్మదిన కానుకగా నారా రోహిత్ నటిస్తున్న "సౌండ్ ఇంజనీర్" చిత్రం ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారా రోహిత్ ఈ చిత్రంలో మరో కొత్త కోణంలో కనిపించనున్నారనే సంకేతాలను ఫస్ట్ లుక్ అందించింది. సరికొత్త లుక్, ఆసక్తికర మైన కాన్సెప్ట్‌తో విడుదలైన పోస్టర్ అభి మానులను, సినీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ ఫస్ట్ లుక్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది. నారా రోహిత్ కెరీర్‌లో "సౌండ్ ఇంజ నీర్" మరో విభిన్నమైన, విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందనే ఆశాభావాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

# గ్రహణం పట్టిన రోడ్లకు కూటమి పాలనలో మోక్షం

- వైసీపీ పాలనలో రహదారుల వ్యవస్థ విధ్వంసం
- రోడ్డు ప్రమాదాల్లో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు
- తమ ప్రభుత్వంలో 900 కోట్లకు పైగా నిధులతో బాగుచేశాం
- రైల్వే, విమానయాన రంగాల్లో వేగంగా పురోగతి సాధించాం
- "ఇంటింటికీ తెలుగుదేశం"లో రెండేళ్ల అభివృద్ధి వివరిస్తాం
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు జూలై 27 నుంచి "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండేళ్లలో ప్రజలకు ఏం చేశాం? అనే విషయాలను నేరుగా ప్రజల వద్దకే వెళ్లి చెప్పే కార్యక్రమమే 'ఇంటింటికీ తెలుగుదేశం'. పార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరంగా తెలియజేస్తారని చెప్పారు. పోటీ ప్రపంచంలో ఏ రాష్ట్రమైనా, దేశమైనా ముందుకు వెళ్లాలంటే రోడ్లు, రైల్వేలు, విమానయాన రంగాలు చాలా ముఖ్యం. రోడ్లు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుంది.. ఇది చాలా చిన్న లాజిక్. ఈ చిన్న సత్యాన్ని గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి పూర్తిగా విస్మరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్ల పరిస్థితి ఎంత దారుణంగా తయారైంది. సరైన నిర్వహణ, పీరియాడికల్ రీ-సర్ఫేసింగ్ లేకపోవడం వల్ల ఐదేళ్లలో దాదాపు 30,000 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని పోలీస్ రికార్డులే చెబుతున్నాయి. రోడ్డు సేఫ్టీకి జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేటాయించింది కేవలం రూ.10 కోట్లు మాత్రమే.

## కూటమి ప్రభుత్వంలో గుంతల నిర్మూలన

కూటమి ప్రభుత్వం రాగానే రోడ్డు రవాణా రంగాన్ని యుద్ధప్రాతిపదికన బాగుచేయడం ప్రారంభించాం. ప్రభుత్వం రాగానే చేపట్టిన తొలి 10 ప్రధాన కార్యక్రమాల్లో "గుంతల నిర్మూలన"ను ఒక బృహత్తర బాధ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం రూ.900 కోట్లకు పైగా నిధులను తక్షణమే ఖర్చు చేశాం. రహదారుల నిర్వహణ, భద్రత కోసం 'డెన్మార్క్' ప్రభుత్వం అమలుచేస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను సైతం స్వీకరించాం. కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా సహకారం అందించింది. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన కాంట్రాక్టర్ల బిల్లులను వేగంగా చెల్లించి పనుల్లో వేగం పెంచాం. ఈ రెండేళ్ల కూటమి పాలనలో రోడ్లు, రైల్వేలు, విమానయాన రంగాల్లో గణనీయమైన మార్పు తీసుకు వచ్చాం. రాష్ట్రాన్ని "ఈస్టర్న్ లాజిస్టిక్స్ హబ్"గా మార్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. అంకెలతో, పక్కా ఆధారాలతో మేము చేసిన అభివృద్ధిని మీ ముందుకు తీసుకువస్తున్నామని వివరించారు.

## వైసీపీ పాలనలో రహదారుల వ్యవస్థ విధ్వంసం

గత ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, నిర్వహణ కోసం కేటాయించింది కేవలం 0.41% మాత్రమే. కనీసం అర శాతం (0.5%) కూడా కేటాయించకుండా పౌరుల ప్రాణాలతో ఆడుకున్నారు. సరైన రోడ్లు లేక, గుంతలమయం కావడం వల్ల ఐదేళ్లలో ఏకంగా 1,16,000 ప్రమాదాలు జరిగ్గా 30,000 మందికి పైగా అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇన్ని వేల మంది చనిపోతున్నా, రోడ్డు భద్రత కోసం జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేటాయించిన నిధులు కేవలం రూ.10 కోట్లు మాత్రమే. ఐదేళ్లలో కనీసం 2,500 కి.మీ రోడ్లు కూడా నిర్మించలేకపోయారు. కానీ 45,000 కిలోమీటర్లకు పైగా ఉన్న రోడ్డు నెట్‌వర్క్‌ను మాత్రం నాశనం చేశారు. ఆర్ అండ్ బీ పరిధిలోని 50% కంటే ఎక్కువ (23,000 కి.మీ) రోడ్లు కనీస నిర్వహణ లేక దెబ్బతిన్నాయి. 2018లో నాటి టీడీపీ ప్రభుత్వం ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్‌తో రూ.4,944 కోట్ల అంచనాతో 6,534 కి.మీ. రోడ్ల నిర్మాణానికి ఒప్పందం చేసుకుంది. కానీ వైసీపీ అధికారం లోకి రాగానే "కమీషన్లు రావు.. కొత్తగా ఒప్పందం చేసుకుంటే డబ్బులొస్తాయి" అనే దుర్బుద్ధితో ఆ కాంట్రాక్టును రద్దు చేసింది. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా వచ్చే రూ.1,980 కోట్ల రుణానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 'మ్యాచింగ్ ఫండ్స్' ఇవ్వక పోవడం వల్ల దాదాపు 2,500 కి.మీ గ్రామీణ, రాష్ట్ర రహదారుల నిధులు పూర్తిగా రద్దయిపోయాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్‌మాల ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన రూ. 36, 000 కోట్ల విలువైన 5 ప్రధాన ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో ఆ భారీ ప్రాజెక్టులు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి. భారత్‌మాలా కింద రావాల్సిన అమరావతి అవుటర్ రింగ్ రోడ్, అమరావతి-అనంతపూర్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టులను అమరావతిపై ఉన్న అసూయ, కక్షతో పూర్తిగా పక్కన పడేసి నాశనం చేశారు. కనీస నిర్వహణ, మరమ్మతులు లేకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 352 కంటే ఎక్కువ ప్రధాన వంతెనలు తీవ్రంగా దెబ్బతిని అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకున్నాయని ధ్వజమెత్తారు.

## కూటమి రెండేళ్ల పాలనలో ఊపందుకున్న ప్రగతి

కూటమి ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వం మిగిల్చిన రోడ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాం. గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్ల బకాయిలను నిలిపివేయడం వల్ల 'ఎల్ అండ్ టీ' వంటి ప్రముఖ జాతీయ నిర్మాణ సంస్థలు రాష్ట్రం వైపు చూడడమే మానేశాయి. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సరుకు రవాణా సమయం రెట్టింపు అయిపోయింది. ఈ ఘోరమైన పరిస్థితిని మా ప్రభుత్వం రెండేళ్ల లోనే పూర్తిగా మార్చివేసింది. అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే వైసీపీ వదిలేసిన రూ.2,300 కోట్ల కాంట్రాక్టర్ల బకాయిల్లో రూ.922 కోట్లను తక్షణమే విడుదల చేశాం. దీంతో పరిశ్రమలు, కాంట్రాక్టర్లలో రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో మొత్తం బడ్జెట్‌లో కేవలం 0.41% మాత్రమే రోడ్లకు కేటాయిస్తే..మా కూటమి ప్రభుత్వం ఈ 24 నెలల్లోనే రూ.5,400 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేసింది. మరో రూ.8,230 కోట్లు పైప్‌లైన్‌లో సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 171 నియోజకవర్గాల్లో రూ.1,061 కోట్లతో "గుంతల రహిత రహదారులు" లక్ష్యంగా పెట్టుకుని 99% పనులు పూర్తి చేశాం. రహదారుల నిర్వహణ కోసం అంతర్జాతీయ స్థాయి 'దాని ష్ ఫైబర్ టెక్నాలజీ', 'పాలిమర్ మోడిఫైడ్ అస్ఫాల్ట్' సాంకేతికతను వినియోగించాం. 20,058 కి.మీ.కి పైగా రహదారులకు రిపేర్లు పూర్తి చేశాం. రోడ్ల మరమ్మతుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2,558 కోట్ల ప్రత్యేక గ్రాంట్‌ను సాధించాం. అమరావతి ఓఆర్ఆర్, అమరావతి-అనంతపూర్ ఎక్స్‌ప్రెస్‌వే వంటి గత ప్రభుత్వం నిలిపివేసిన ప్రాజెక్టులతో పాటు రూ. 81,000 కోట్లకు పైగా విలువైన 7 ప్రధాన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఆమోదం పొందాం. టీడీపీ (2014-19) సిమెంట్ కాంక్రీట్ రోడ్లు 25,000 కి.మీ, కూటమి ప్రభుత్వం (2024-26) 5,050 కి.మీ, వైసీపీ (2019-24) 1,800 కి.మీ. బ్లాక్ టాప్ రోడ్లు (2014-19) 22,283 కి.మీ, (2024-26)లో 2,500 కి.మీ. వైసీపీ (2019-24)లో 737 కి.మీ. రాష్ట్ర రహదారులు (2014-19) 2,700 కి.మీ, (2024-26)లో 1,307 కి.మీ. (రూ. 3,000 కోట్ల కొత్త పనులు), వైసీపీ (2019-24)లో 1,200 కి.మీ. గ్రీన్ ఫీల్డ్ హైవేలు కూటమి ప్రభుత్వం (2024-26)లో 4 ప్రాజెక్టులు వేగంగా పురోగతి. వైసీపీ (2019-24)లో ఒక ప్రాజెక్ట్. అంకెల గారడీ చేసింది వైసీపీ ప్రభుత్వం. మేము చెప్పే ప్రతీ అంకెకు ఆధారాలు డ్యాష్‌బోర్డ్‌లో స్పష్టంగా ఉన్నాయి. దీనిపై ఏ వేదికపైన అయినా చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. వైసీపీ ఐదేళ్లలో చేసిన దానికంటే కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలోనే 3 నుంచి 4 రెట్లు ఎక్కువ అభివృద్ధి సాధించిందని తెలిపారు.

## రైల్వే, విమానయాన రంగాల్లో ప్రగతి పరుగులు

గత వైసీపీ ఐదేళ్ల హయాంలో రోడ్లే కాదు... రైల్వే, విమానయాన రంగాలు కూడా తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే కేంద్రంతో సమర్థవంతంగా చర్చలు జరిపి రాష్ట్రానికి రావాల్సిన ప్రతి ఒక్క కీలక ప్రాజెక్టును సాధించుకుని వచ్చాం. ఐదేళ్ల పాటు వైసీపీ సాధించలేకపోయిన దక్షిణ కోస్తా రైల్వేజోన్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాకారం చేసింది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో హెడ్‌క్వార్టర్స్‌ను అందుబాటులోకి తెచ్చాం. దీనిద్వారా మన రాష్ట్రానికి సంవత్సరానికి రూ.15,000 కోట్లకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశం ఏర్పడింది. కేంద్ర బడ్జెట్ నుంచి ఏపీ రైల్వే ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ.10,134 కోట్లు సాధించాం. రాజధానే లేని వైసీపీ పాలనలో కనెక్టివిటీ గురించి ఆలోచించే దిక్కే లేకుండేది. కానీ, అమరావతి రాజధానికి రూ. 2,245 కోట్ల అంచనాతో 57 కిలోమీటర్ల కొత్త రైలు మార్గానికి కేంద్రం ఆమోదం పొంది పనులు ప్రారంభించాం. గత 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు – భద్రాచలం రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి అమల్లోకి తెచ్చాం. రాష్ట్రవ్యాప్తంగా 73 అమృత్ భారత్ స్టేషన్ల ఆధునీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే మంగళగిరి, రాయనపాడు, ఖమ్మం స్టేషన్లను రూ.47 కోట్లతో ఆధునికరించి ప్రధాని మోదీ, మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 8 జతల వందేభారత్, 8 జతల అమృత్ భారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. రాష్ట్రంలో 100% రైల్వే విద్యుదీకరణ, ఆధునికీకరణ పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ రవాణా రంగానికి మణిమకుటం వంటి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే ఆగస్టు 1వ తేదీన గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించబోతున్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో "భోగాపురం ఎయిర్‌పోర్ట్ వద్దు... రాగానే ఆపేస్తాం" అని బహిరంగంగా చెప్పిన జగన్‌రెడ్డి..ఆగస్టు 1న భోగాపురం ప్రారంభమవుతుంటే ఏ ముఖం పెట్టుకుని మాట్లాడతారు? రూ. 12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రోడ్లకు 0.41% మాత్రమే ఖర్చు చేయ డం, అంతర్జాతీయ రుణాల్లో డిఫాల్ట్ కావడం, 352 వంతెనలను ప్రమాదంలోకి నెట్టడం, 30,000 మంది ప్రాణాలను గుంతల రోడ్లకు బలి ఇవ్వడం... ఇదా వైసీపీ ఐదేళ్ల పరిపాలన? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు... ఇవన్నీ కూడా ఏపీ ఆర్థిక రంగానికి, ప్రజల భద్రతకు, లాజిస్టిక్స్ కనెక్టివిటీకి ప్రధాన ఇంజిన్లుగా మారాయని వివరించారు.

## కొత్తగా రూ.81,879 కోట్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులు

మౌలిక సదుపాయాలు మెరుగైతేనే రాష్ట్రం ఆర్థికంగా వృద్ధి చెందుతుందనేది జగద్విదితమైన సత్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పూర్తయిన ప్రాజెక్టులతో పాటు, రాబోయే 3-4 సంవత్సరాల్లో రాష్ట్ర రూపురేఖలను మార్చేసే 1,749 కిలోమీటర్ల పొడవైన నూతన జాతీయ రహదారులను (రూ.81,879 కోట్ల అంచనా వ్యయంతో) కేంద్రం నుంచి మంజూరు చేయించుకున్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా... ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. మా పాలనలో ఎలాంటి రాజకీయ పక్షపాతం లేదు. ఉత్తరాంధ్ర భోగాపురం కనెక్టివిటీ పొడవు: 108 కి.మీ., వ్యయం: రూ.3,653 కోట్లు ఇప్పటికే తొలి దశలో 60 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయింది. 200 కిలోమీటర్ల కడప – పులివెందుల రహదారి వ్యయం: రూ. 8,300 కోట్లు పులివెందులలో ఉండే జగన్‌రెడ్డి గారికి కూడా కడపకు రాకపోకలు సులభతరం కావాలని, రాయలసీమలో పరిశ్రమలు, సరుకు రవాణా పెరగాలని ఈ ప్రాజెక్టును మంజూరు చేయించాం. హైదరాబాద్ – విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే పొడవు: 237 కి.మీ., వ్యయం: రూ.10,400 కోట్లు ప్రస్తుత రహదారి విస్తరణతో పాటు ఎయిర్‌పోర్ట్ నుంచి డ్రై పోర్ట్, విజయవాడకు నేరుగా ఎక్స్‌ప్రెస్ వే కనెక్టివిటీ. అమరావతి అవుటర్ రింగ్ రోడ్ పొడవు: 190 కి.మీ, వ్యయం: రూ. 25,000 కోట్లు ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-65, బందర్ పోర్ట్ కనెక్టివిటీతో అమరావతి చుట్టూ ప్రపంచ స్థాయి ఓఆర్ఆర్ నిర్మాణం శరవేగంగా ప్రారంభమైంది. కడప ఎయిర్‌పోర్ట్ రోడ్ పొడవు: 104 కి.మీ, వ్యయం: రూ. 3,000 కోట్లు విమానాశ్రయ అనుసంధానతను పెంచేందుకు ప్రత్యేక ప్రాజెక్టు. విశాఖపట్నం పోర్ట్ కనెక్టివిటీ రోడ్ పొడవు: 120 కి.మీ., వ్యయం: రూ. 7,200 కోట్లు. బెంగళూరు – విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే పొడవు: 344 కి.మీ (ఏపీ పరిధిలో), వ్యయం: రూ. 19,000 కోట్లు రాయలసీమ, కోస్తా జిల్లాలను అనుసంధానిస్తూ 56 భారీ వంతెనలు, 5 టన్నెళ్లతో అద్భుతమైన నిర్మాణ ప్రణాళిక. 29 జాతీయ రహదారుల ప్రాజెక్టుల కింద 272 కి.మీ. పొడవున రూ.5,233 కోట్ల పనులు మంజూరయ్యాయి. ఈ అంకెలన్నీ ఏదో గారడీ కావు. రాష్ట్రం కోసం రోడ్ల పొడవు, చేసిన ఖర్చు, రాబోయే ప్రాజెక్టుల అంచనా వ్యయం. ప్రతీదీ పక్కా ఆధారాలతో ప్రజల ముందు ఉంచు తున్నాం. గత ఐదేళ్లలో ఏమీ చేయలేని వారి వైఫల్యాలను ఎండగడుతూనే, కూటమి ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని, సాధించిన విజయాలను మీ ముందుకు తీసుకువస్తున్నాం. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో మా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు మీ ఇంటికి రాబోతున్నారు. పత్రికలు, మాధ్యమాలలో వస్తున్న ప్రకటనలను గమనించండి. ఏమైనా అనుమానాలు ఉంటే వచ్చిన నాయకులను ధైర్యంగా అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# ఆసుపత్రుల్లో పక్కాగా వ్యర్థాల నిర్వహణ

- సీసీ ఫుటేజ్‌లో నమోదయ్యేలా చూడాలి
- రద్దీ అరికట్టి ఇన్ఫెక్షన్ నిరోధానికి చర్యలు
- 80 ప్రభుత్వాసుపత్రుల్లో నీటి శుద్ధి ప్లాంట్లు
- రూ.83 కోట్ల వ్యయంతో పూర్తిచేయాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రుల్లో జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ (బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్), కలుషిత నీటి శుద్ధీకరణ పూర్తిగా చట్టాలు, నియమాలకు అనుగుణంగా జరగాలని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రమైన వాతావరణానికి కీలకమైన ఈ అంశాలపై ఉన్నతాధికారులు, నిపుణులతో శుక్రవారం సాయంత్రం మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ విషయాలకు సంబంధించి చట్ట ప్రమాణాలు, అమలులో వ్యత్యాసంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. లోపాలను సవరించడానికి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. నెత్తురు, చీముతో కూడిన బ్యాండేజీలు, వాడిన ఇంజక్షన్ సూదులు, పదునైన బ్లేడులు, తొలగించబడిన కణ భాగాలు, అవయవాలు, కాలం చెల్లిన మందులు, వైద్య పరికరాలను జీవ వ్యర్థాలుగా పిలుస్తారు. ప్రతి ఒక్క బెడ్ (పడకకు) దాదాపు రోజుకు 400 గ్రాముల బయో మెడికల్ వేస్ట్ వస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో 13 లక్షల కిలోల వ్యర్థాలు వెలు వడుతున్నట్లు అంచనా. వీటిని నియమాల మేరకు సమీకరించి వేరు చేసి నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది. వ్యర్థాల నిర్వహణలో కొన్ని లోపాలు జరుగుతున్నట్లు మంత్రి గమనించారు. వాటిని నిర్దేశించిన ప్రమాణాల మేరకు వివిధ రకాల సంచుల్లో రవాణా చేసి తరలించాలని, ఇందుకోసం ఆసపత్రుల వారీగా పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ అంతా సీసీ టీవీల్లో నమోదయ్యేలా చూడాలని, బార్ కోడింగ్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు.



**కలుషిత జలాల శుద్ధికి 80 ప్లాంట్లు**

బోధానాసుపత్రులు, సెకండరీ ఆసుపత్రుల్లో నిర్దేశించిన ప్రమా ణాల మేరకు కలుషిత జలాల శుద్ధి జరగకపోవడంపై మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేశారు. సెకండరీ ఆసుపత్రుల్లో కేవలం నూజివీడు, బనగానపల్లి ఏరియా ఆసుపత్రుల్లో మాత్రమే కలుషిత నీటి జలాల శుద్ధి ప్లాంట్లు(సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్) ఉన్నట్లు మంత్రి దృష్టికొచ్చింది. 40 బోధన, సూపర్ స్పెషాలిటీ ఆసుప త్రుల్లో 17 చోట్ల ఎస్‌టీపీలు లేవు. ఈ పరిస్థితి ఆమోద యోగ్యం కాదని, వెంటనే సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్(డీఎంఈ) పరిధిలోని 17 బోధన, స్పెషా లిటీ ఆసుపత్రులు, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్(డీఎస్‌హెచ్) పరిధిలోని మొత్తం 54 ఏరియా, తొమ్మిది జిల్లా ఆసుపత్రుల్లో వెంటనే ఎస్‌టీపీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ 80 ఆసుపత్రుల్లో ఎస్‌టీపీల ఏర్పాటుకు రూ.83 కోట్లు ఖర్చవుతుందని అధికారులు తెలిపారు. 10 నెలల్లో నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్లాంట్ల స్థాపనతో ఆయా ఆసుపత్రుల సేవల నాణ్యత రేటింగ్ పెరుగుతుందని పేర్కొన్నారు.

**అనవసర రద్దీ కట్టడి చేయాలి**

జన సమ్మర్ధం ఎక్కువగా ఉంటే వ్యాధుల సంక్రమణ(ఇన్ఫెక్షన్) ఎక్కువగా జరిగే అవకాశమున్నందున ప్రభుత్వాసుపత్రుల్లో అనవసర తాకిడిని తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. మొదటి దశలో ఐసీయూ, ఇతర వార్డుల్లో రద్దీని తగ్గించేలా చర్యలు ప్రారంభించాలని నిర్ణయించారు. నియమాల మేరకు నిర్ణీత వేళల్లో మాత్రమే సహాయకులు, సందర్శకులు ఉండేలా అనుమతించాలని, ఎటువంటి సిఫారసులను అంగీకరించవద్దని స్పష్టం చేశారు. ఈ దిశగా అనంతపురం, విజయవాడ, శ్రీకాకుళం బోధానాసుపత్రుల్లో పైలెట్ ప్రాజెక్టు చేపట్టి ఫలితాలను మూల్యాంకనం చేయాలని సమీక్షలో నిర్ణయించారు.

**ఓపీ స్లిప్పులు ఉన్న వారికే అనుమతి**

అనంతరం ఓపీ స్లిప్పులు పొందిన వారు మాత్రమే ఆసుపత్రుల ప్రాంగణంలో సంబంధిత చోట్ల వద్దకు ప్రవేశించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# గుంటూరులో నీటి సమస్యకు చెక్

- అమృత్ 2.0 పథకం, యూఐడీఎఫ్ పనుల ప్రారంభం
- విలీన గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్




గుంటూరు(చైతన్యరథం): బటన్ నొక్కితే ఓట్లు రావు.. పనులు చేస్తేనే వస్తాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లాకు శాశ్వత మంచినీటి అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యేలు కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. అమృత్ 2.0 పనులతో 50 ఏళ్లకు నీటి సమస్య ఉండదని పెమ్మసాని తెలిపారు. ఎంపీ నిధుల ద్వారా ఏడాదికి రూ.5 కోట్లు వస్తాయని, మరో రాజ్యసభ సభ్యుడు ఉండటంతో అదనంగా మరో రూ.5 కోట్లు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత గుంటూరు జనాభా 8 లక్షలు ఉండగా ప్రస్తుతం 11 లక్షలకు చేరిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు పెరిగాయని చెప్పారు. కృష్ణా నది నుంచి తక్కెళ్లపాడు వరకు రూ.400 కోట్లతో పైప్‌లైన్ల ఆధునికీకరణ చేపట్టి 90 నుంచి 130 ఎంఎల్‌డీ నీటి సరఫరా అందిస్తున్నామని, ఇంకా 35 ఎంఎల్‌డీ నీటి అవసరం ఉందన్నారు. 2019కి ముందు గుంటూరు నీటి సమస్య పరిష్కారానికి రూ.160 కోట్లు మంజూరు చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదని తెలిపారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఆ నిధుల్లో ఒక్క రూపాయి కూడా వినియోగించలేదని ఆరోపించారు. ఈ అంశంపై వైసీపీ నాయకులతో చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. తక్కెళ్లపాడులో మరో 50 ఎంఎల్‌డీ నీటి కోసం రిజర్వాయర్ నిర్మిస్తున్నామని, రూ.577 కోట్లతో రింగ్ రోడ్డు పైప్‌లైన్ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే విలీన గ్రామాలకు వచ్చే 50 ఏళ్ల వరకు నీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. నాయకులు మారినా ప్రజల ఇళ్లలో నీటి సరఫరా ఆగకుండా శాశ్వత పరిష్కారాలు కల్పిస్తున్నామని, బటన్ నొక్కడం ద్వారా కాకుండా ప్రజలకు అవసరమైన రోడ్లు, నీరు వంటి మౌలిక వసతులు కల్పించడం ద్వారానే ప్రజల మద్దతు లభిస్తుందని వ్యాఖ్యానించారు.





# పేద కుటుంబానికి టీడీపీ ఆర్థికసాయం

మంగళగిరి(చైతన్యరథం): గుంటూరుకు చెందిన పగడాల అరుణ, గణేష్ దంపతుల కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. గత కొంతకాలంగా తీవ్ర అనా రోగ్యంతో బాధపడుతున్న గణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యఖర్చులు భారంగా మారడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబం సహాయం కోసం శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఆశ్రయించింది. కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం వెంటనే స్పందించింది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య చేతులమీదుగా ఆ కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అత్యంత క్లిష్ట సమయంలో తమ బాధను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో మొత్తం ఓటర్లు 4.16 కోట్లు

- ఆగస్టు 30 వరకు నమోదుకు మరో అవకాశం
- ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,16,27,694గా నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓటర్ల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించారు. అత్యధికంగా 44,89,488 మంది ఓటర్లకు సరైన అడ్రస్ లేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,22,174 మంది ఓటర్లు మరణించినట్లు వెల్ల డించారు. అలాగే 14,43,886 మంది ఓటర్లు మరో చోటుకు బదిలీ అయ్యారని, ఇతర ప్రాంతాల్లో కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 7,37,216గా ఉందన్నారు. ఆచూకీ లభించని ఓటర్ల సంఖ్య 7,77,885గా తేలిందని వివరించారు. అలాగే ఇతర కేటగిరీల కింద మరో 8,327 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. అర్హులైన వారు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 30 వరకు సరైన డాక్యుమెంట్లను చూపించి మరలా ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించారు.



# ఇంధన వెలుగులు... ప్రగతి అడుగులు

## విద్యుత్ రంగాన్ని నష్టాల నుంచి లాభాలవైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం




**విద్యుత్ అనేది కేవలం ఒక సేవ మాత్రమే కాదు... రాష్ట్ర అభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి, వ్యవసాయానికి, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు కీలకమైన శక్తి. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ లేకుండా ఏ రంగం కూడా ముందుకు సాగదు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విద్యుత్ రంగాన్ని సమగ్రంగా బలోపేతం చేస్తూ పరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. గతంలో విద్యుత్ రంగం అప్పులు, ఆర్థిక అసమతుల్యత, అధిక విద్యుత్ కొనుగోళ్లు, పెరుగుతున్న చార్జీలు, నిర్వహణ లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొంది. ఈ పరిస్థితులను అధిగమిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది.**

### వైట్ పేపర్‌తో ప్రజల ముందుకు వాస్తవాలు

ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే విద్యుత్ రంగ పరిస్థితిపై వైట్ పేపర్ విడుదల చేసి గతంలో ఏర్పడిన ఆర్థిక, పరిపాలనా సమస్యలను ప్రజలకు వివరించింది. అదే సమయంలో వాటి పరిష్కారానికి చేపట్టిన సంస్కరణలు, భవిష్యత్ కార్యాచరణను కూడా పారదర్శకంగా ప్రజల ముందుంచింది. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజా ప్రయోజనాలకే అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టింది.

### రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్

వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనే భావనతో రైతులకు పగటి పూట తొమ్మిది గంటల పాటు నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరాను ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తోంది. పగటిపూట విద్యుత్ అందుబాటులో ఉండడం వల్ల రైతులు రాత్రివేళ పొలాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గింది. ప్రమాదాలు తగ్గడంతో పాటు వ్యవసాయ నిర్వహణ మరింత సులభమైంది. మూడు డిస్కంల పరిధిలో ఇప్పటికే లక్షన్నర వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందించగా... ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోంది.

### ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్

రాష్ట్రంలోని గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు 24 గంటల పాటు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడాన్ని ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా తీసుకుంది. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి, కొనుగోలు, ప్రసార వ్యవస్థలను బలోపేతం చేస్తూ ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతోంది.

### రెండేళ్లుగా చార్జీలు పెంచలేదు

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పలుమార్లు పెరిగి ప్రజలపై అదనపు భారం పడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలను పెంచకుండా ప్రజలకు ఉపశమనం కల్పించింది. అంతేకాదు రాబోయే మూడేళ్ల పాటు కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### ట్రూ-అప్ భారం నుంచి ప్రజలకు ఊరట

గతంలో విధించిన ట్రూ-అప్ చార్జీల వల్ల వినియోగదారులపై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడే పరిస్థితి ఏర్పడింది. ఈ భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వం రూ.4,497 కోట్ల ట్రూ-అప్ మొత్తాన్ని స్వయంగా భరించింది. అంతే కాకుండా దేశంలోనే తొలిసారిగా "ట్రూ డౌన్" విధానాన్ని అమలు చేసి వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పించింది.

### సబ్సిడీలకు భారీ కేటాయింపులు

వ్యవసాయం, ఆక్వా రంగం, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, చేతివృత్తిదారులు, పవర్‌లూమ్ కార్మికులు, చిన్న వ్యాపారులు తదితర వర్గాలకు రాయితీ విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం 2026–27 సంవత్సరానికి రూ.15,790 కోట్ల సబ్సిడీ భారం భరిస్తోంది. ఇది సంక్షేమం, సామాజిక న్యాయం, ఉత్పాదక రంగాల అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

### చిన్న వ్యాపారులకు విద్యుత్ చార్జీల తగ్గింపు

దేశంలో అరుదుగా కనిపించే విధంగా రెండు లక్షల చిన్న, మధ్య తరహా వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు యూనిట్ విద్యుత్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించారు. యూనిట్‌కు రూ.2.30 తగ్గింపు ఇవ్వడం ద్వారా చిన్న వ్యాపారాల నిర్వహణ వ్యయం తగ్గి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించింది.

### విద్యుత్ కొనుగోలు వ్యయంలో భారీ ఆదా

సమర్థవంతమైన విద్యుత్ కొనుగోలు విధానాలు, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి పెంపు, అందుబాటులో ఉన్న వనరుల సమర్థ వినియోగం వల్ల యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ.5.42 నుంచి రూ.4.90కు తగ్గించగలిగింది. యూనిట్‌కు 52 పైసలు ఆదా కావడంతో ప్రభుత్వంపై పడే వేల కోట్ల రూపాయల అదనపు భారం తగ్గింది. ఇదే విధానాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది చివర నాటికి యూనిట్ ధరను రూ.4.60కు, 2029 నాటికి రూ.1.19కు తీసుకురావాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

### డిస్కంల పనితీరులో గణనీయమైన మెరుగుదల

విద్యుత్ బిల్లుల వసూళ్లలో సమర్థత పెరిగింది. కలెక్షన్ ఎఫిషియెన్సీ 94.99 శాతం నుంచి 99.26 శాతానికి చేరుకోవడం డిస్కంల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసింది. అదే సమయంలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లైన్ లాసులను 12.05 శాతం నుంచి 9.99 శాతానికి తగ్గించడం ద్వారా విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గించారు.

### రూ.6వేల కోట్లతో మౌలిక వసతుల విస్తరణ

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణానికి రూ.6వేల కోట్లతో భారీ ప్రణాళిక అమలు చేస్తున్నారు. తాళ్లాయపాలెంలో 400 కేవీ, ఏలూరులో 220 కేవీ, ఉండిలో 220 కేవీ సబ్‌స్టేషన్లను ప్రారంభించగా మరెన్నో సబ్ స్టేషన్లు నిర్మాణ దశలో ఉన్నాయి. లో ఓల్టేజీ సమస్యలను పరిష్కరించేందుకు వందలాది డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు 200కు పైగా కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం కొనసాగుతోంది.

### భవిష్యత్‌కు సిద్ధమవుతున్న విద్యుత్ వ్యవస్థ

విశాఖ నగరంలో రూ.1,200 కోట్లతో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పనులు ప్రారంభమయ్యాయి. తుపాన్లు, భారీ వర్షాల సమయంలో విద్యుత్ అంతరాయాలు తగ్గించడమే దీని ప్రధాన లక్ష్యం. రాష్ట్రం 900 కిలో మీటర్లకు పైగా తీర ప్రాంతం ఉండటంతో దశలవారీగా మరిన్ని ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. గత రెండేళ్లలో విద్యుత్ రంగంలో చేపట్టిన ఈ సంస్కరణలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా విద్యుత్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. రైతు నుంచి పరిశ్రమ వరకు, గృహ వినియోగదారు నుంచి చిన్న వ్యాపారి వరకు ప్రతి వర్గానికీ విద్యుత్ రంగంలో స్పష్టమైన మార్పు కనిపించేలా ప్రభుత్వం వ్యవస్థను పునర్నిర్మించింది.

### గ్రీన్ ఎనర్జీలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

భవిష్యత్తు ఇంధనం గ్రీన్ ఎనర్జీ అనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సుస్థిర అభివృద్ధి వైపు మళ్లించింది. పర్యావరణ పరిరక్షణతో పాటు పెట్టుబడులు, ఉపాధి, విద్యుత్ స్వయం సమృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 తీసుకొచ్చింది. దీనిద్వారా సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (PSP), బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు, కంప్రెస్ట్ బయోగ్యాస్ (CBG) ప్లాంట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ విధానంతో రాష్ట్రాన్ని 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే దాదాపు 98 గిగావాట్ల సామర్థ్యానికి అనుమతులు మంజూరు చేయడం ఈ దిశలో కీలక మైలురాయిగా నిలిచింది.

### రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు

గ్రీన్ ఎనర్జీ రంగంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితాన్నిచ్చాయి. గత రెండేళ్లలోనే రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. రాబోయే సంవత్సరాల్లో ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు సుమారు 7.5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కార్యాచరణ కొనసాగుతోంది. ఇది రాష్ట్రాన్ని దేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా మారనుంది.



### గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు భారీ ప్రణాళిక

ఉత్పత్తి అయ్యే గ్రీన్ విద్యుత్‌ను సమర్థవంతంగా ప్రసారం చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రూ.22వేల కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రతిపాదనలు పంపించారు. అదే సమయంలో CTU, STU వ్యవస్థలను బలోపేతం చేస్తూ భవిష్యత్తులో భారీ విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా జాతీయ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ఏర్పాట్లు చేస్తున్నారు.

### థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో రికార్డు

గ్రీన్ ఎనర్జీతో పాటు సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తినీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి చేస్తోంది. విజయవాడ థర్మల్, రాయలసీమ థర్మల్, శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతో రాష్ట్ర జెన్‌కో చరిత్రలోనే 6,160 మెగావాట్ల లైఫ్‌టైమ్ హై విద్యుత్ ఉత్పత్తి నమోదైంది. నాణ్యమైన బొగ్గు సరఫరా, ముందస్తు నిల్వలు, సమర్థ నిర్వహణ, ప్లాంట్ల పనితీరు మెరుగుదల కారణంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (PLF) 85 శాతానికి పైగా చేరుకోవడం విశేషం. దీంతో బహిరంగ మార్కెట్ నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు అవసరం తగ్గి ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదా కలిగింది.

### డిమాండ్‌కు తగ్గ సరఫరా

రాష్ట్రంలో పారిశ్రామిక, వ్యవసాయ, గృహ వినియోగం పెరగడంతో రోజువారీ విద్యుత్ వినియోగం 238 మిలియన్ యూనిట్ల నుంచి 275 మిలియన్ యూనిట్లకు పెరిగింది. అలాగే గ్రిడ్ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15వేల మెగావాట్లకు పైగా నమోదైనప్పటికీ ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించడం విద్యుత్ శాఖ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.

### ఇళ్లకు పీఎం సూర్యఘర్

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని రాష్ట్రంలో వేగంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రానికి 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు కేటాయించగా ఇప్పటికే లక్షలాది ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటయ్యాయి. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేస్తుండగా త్వరలో బీసీ కుటుంబాలకు కూడా విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇళ్లపై సోలార్ వ్యవస్థలు ఏర్పాటైతే విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తోంది.

### వ్యవసాయ రంగానికి పీఎం కుసుమ్

వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ భారం తగ్గించడంతో పాటు రైతులకు శాశ్వత పరిష్కారం అందించేందుకు పీఎం కుసుమ్ పథకం అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 11కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి దాదాపు 2.93 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం పూర్తయితే రైతులకు నిరంతరాయంగా విద్యుత్ అందడమే కాకుండా ప్రభుత్వంపై సబ్సిడీ భారం కూడా తగ్గుతుంది.

### సామాజిక న్యాయానికి పెద్దపీట

ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలో సుమారు 22లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఆక్వా రైతులకు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా, చేతివృత్తిదారులు, పవర్‌లూమ్ కార్మికులు, హెయిర్ కటింగ్ సెలూన్లు, ధోబీ ఘాట్లు, స్వర్ణకారులకు ప్రత్యేక రాయితీ విద్యుత్ అందించడం ద్వారా వివిధ వర్గాలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తోంది.

### ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

విద్యుత్‌రంగ విజయానికి ఉద్యోగులే మూలస్తంభమనే నమ్మకంతో ప్రభుత్వం వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రతి నెలా జీతాలను సకాలంలో చెల్లించే విధానాన్ని అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రతకు చర్యలు చేపట్టింది. విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీకి త్వరలోనే నియామక ప్రక్రియ చేపట్టనుంది. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా అండగా నిలుస్తోంది. నూతన సాంకేతికత, ఆధునిక విద్యుత్ వ్యవస్థలకు అనుగుణంగా ఉద్యోగులకు నిరంతర శిక్షణ అందిస్తూ భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేస్తోంది.



శశికుమార్
తెలుగుదేశం సైనికుడు

# నెరడి బ్యారేజీకి రూ.641కోట్లు... వంశధారకు శాశ్వత జలభరోసా

**●అచ్చెన్న నాయకత్వానికి మరో మైలురాయి... జిల్లా ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి క్యాబినెట్ వరకు నిరంతర కృషి**

**●1961 నాటి కల నెరవేర్చిన నెరడి బ్యారేజ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ఇంజనీర్ల కృతజ్ఞతలు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర సాగునీటి రంగ చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. వంశధార పరివాహక ప్రాంత రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నెరడి బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.641 కోట్లు మంజూరు చేయడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాలుగా చిక్కుముడిగా మారిన జల వివాదానికి తెరదించి, అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తూ ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించడంలో రాష్ట్ర వ్యవసాయ, అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చూపిన అనన్యసామాన్యమైన కృషిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ సందర్భంగా శనివారం నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఇరిగేషన్ అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి ఘనంగా అభినందించారు.

**జిల్లా ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి క్యాబినెట్ వరకు నిరంతర కృషి**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాను కరువు కోరల నుంచి శాశ్వతంగా విముక్తి చేయాలన్న బలమైన సంకల్పంతో మంత్రి అచ్చెన్నాయుడు అహర్నిశలు శ్రమించారని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. న్యాయపరమైన అడ్డంకులను అధిగమిస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి గెజిట్ నోటిఫికేషన్ విడుదలయ్యేలా ఢిల్లీ స్థాయిలో ఆయన జరిపిన రాయబారం మునుపెన్నడూ లేనిదని గుర్తుచేశారు. కేవలం గెజిట్‌కే పరిమితం కాకుండా, రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తన గళాన్ని వినిపించి ఏకంగా రూ.641 కోట్ల భారీ నిధులను ప్రాజెక్టుకు మంజూరు చేయించడంలో మంత్రి చూపిన పట్టుదల, జిల్లా ప్రయోజనాల పట్ల ఆయనకున్న అంకితభావానికి, నాయకత్వ పటిమకు నిదర్శనమని కీర్తించారు.

**రూపకల్పన నుంచి పరిపాలన అనుమతుల వరకు ఇరిగేషన్ అధికారులతో అడుగడుగునా సమీక్షలు**

నెరడి బ్యారేజీ ప్రాజెక్టు రూపకల్పన, వ్యయ అంచనాలు, డీపీఆర్ (ప్రాజెక్టు ప్రతిపాదన) తయారీ నుంచి క్యాబినెట్ ఆమోదం పొందే వరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇరిగేషన్ అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టు ప్రతి దశలో అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ, అవసరమైన సూచనలు అందించి, ప్రతిపాదనలు వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. ఈ నిరంతర కృషి ఫలితంగానే ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం లభించి, రూ.641 కోట్ల నిధుల మంజూరుకు మార్గం సుగమమైంది

**రామ్మోహన్ నాయుడు సమన్వయంతో ముందుకు ప్రాజెక్టు**

నెరడి బ్యారేజీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం లభించేలా కృషి చేయడంతో పాటు, పరిపాలన అనుమతులు సాధించడంలో మంత్రి అచ్చెన్నాయుడు కీలక పాత్ర పోషించారని ఇంజనీర్లు పేర్కొన్నారు. అలాగే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర జలశక్తి శాఖ ఉన్నతాధికారులతో సమన్వయం చేసి, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించడం వల్లే ప్రాజెక్టు ముందుకు సాగేందుకు మార్గం సుగమమైందని కొనియాడారు.

**రైతాంగానికి శాశ్వత జల భరోసా అచ్చెన్నాయుడి చొరవతో నెరడి**

బ్యారేజీ నిర్మాణం పూర్తయితే వర్షాధార సాగుపై ఆధారపడుతున్న వేలాది మంది రైతులకు, లక్షలాది ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అధికారులు తెలిపారు. కరువు ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, తాగునీటి ఎద్దడికి సైతం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనుకున్నది సాధించే వరకు విశ్రమించని నాయకుడు మంత్రిఅచ్చెన్నాయుడేనని వారంతా హర్షం వ్యక్తం చేశారు.మంత్రిని కలిసినవారు వంశధార ఎస్ఈ జి. రామచంద్రరావు ఇరిగేషన్ ఎస్ఈ పి. సుధాకరరావుటెక్కలి ఈఈ బి. శేఖరరావునరసన్నపేట ఈఈ శ్రీ ఎం. మురళీమోహన్ వంశధార డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

# గీత కులాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి వాసంశెట్టి



విశాఖపట్నం (చైతన్యరథం): గీత కులాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం గీత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతమ్మధారలోని శెట్టిబలిజ భవనంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలు, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. చెట్టుపై నుంచి కిందపడి మరణించిన కార్మికులకు గతంలో మాదిరిగానే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయమై సీఎం చంద్రబాబుతో మాట్లాడి, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెనుకబడిన గీత కులాల విద్యార్థులు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే విశాఖలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో గీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిల్లి సుజాత నూకరాజు, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ ఛైర్మన్ కొల్లి సింహాచలం, పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి ఛైర్మన్ కడవల రఘు, నాయకులు, గీత కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే ప్రధాన రహదారుల అభివృద్ధి: ఎం.వి. ప్రణవ్ గోపాల్**

విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి శాఖమంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. శనివారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజభరత్, సి.ఈ. వినయ్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమనాశ్రయం ఆగస్టు 1న దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుందన్నారు. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావటంతో ఉత్తరాంధ్ర వాసుల కల నెరవేరబోతుందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థికముఖచిత్రం మార్చేస్తుందని , ఈ విమానాశ్రయం పెట్టుబడులను ఆకర్షించేందన్నారు. ఒక విధంగా చెప్పాలంటే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్‌గా, పర్యాటకంతో పాటు పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ చేంజర్ మారనుందన్నారు. భోగాపురం విమానాశ్రయం రావటంతో ఎన్నో కొత్త పరిశ్రమంలు, ఐటీ కంపెనీలు ఉత్తరాంధ్రకు తరలిరానున్నాయని, స్థానిక యువతకు విమానాయానం, కార్గో, పర్యాటకం, ఆతిధ్యరంగం వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి లభించనుందన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఉత్తరాంధ్ర యువత తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో సరికొత్త ప్రగతి

**● అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ : ఎమ్మెల్యే గణబాబు**



విజయవాడ (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారమయ్యే చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ఈ ఆగస్టు 1వ తేదీన గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానుందని ఆయన వెల్లడించారు. ఈ సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకుని గోపాలపట్నంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ గణబాబు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు, ఈ ప్రాంత ఉన్నతమైన ప్రగతికి చిహ్నంగా ఆయన పావురాలను గాల్లోకి ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యవేక్షణలో అత్యంత వేగంగా పనులు పూర్తి చేసుకున్న ఈ విమానాశ్రయం, ఉత్తరాంధ్ర అభివృద్ధి ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. రవాణా సదుపాయాలకే పరిమితం కాకుండా పారిశ్రామిక, పర్యాటక, వాణిజ్య రంగాల్లో భారీ మార్పులకు, వేలాది మంది యువతకు ఉపాధి కల్పనకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువు కానుందని తెలిపారు. హైదరాబాద్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఎలాగో, ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఒక గేమ్ చేంజర్ కాబోతుందన్నారు. ఆగస్టు 1న జరగబోయే ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ వేడుకలను ఉత్తరాంధ్రలోని ప్రతి ఒక్కరూ ఒక పండుగలా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, పౌరులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు బోగాపురం ఎయిర్‌పోర్టు ఓ వరం

**● అభిమానులతో కలిసి ఎయిర్‌పోర్టును సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల**



ఎస్‌కోట (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనుల పరిశీలనకు శనివారం ఉదయం బయలుదేరి వెళ్లారు. ఎల్.కోటలోని ఆమె నివాసం నుంచి సుమారు 100 కార్లతో భారీ కాన్వాయ్‌లో బయలుదేరిన ఈ పర్యటన స్థానికంగా తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రగతిని, రన్‌వే పనులను సమగ్రంగా పరిశీలించేందుకు ఈ పర్యటన చేపట్టారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ సొంత వాహనాల్లో ఈ కాన్వాయ్‌లో పాల్గొని ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచారు. భోగాపురం చేరుకున్న అనంతరం, ఎమ్మెల్యే ఎయిర్‌పోర్ట్ అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకోనున్నారు. ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ఉత్తరాంధ్ర ప్రజల కలల ప్రాజెక్టు అయిన భోగాపురం విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరికొద్ది రోజుల్లో అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు

**● జలహారతి కార్యక్రమంలో పాల్గొనున్న సీఎం చంద్రబాబు : మంత్రి అనిత**



పాయకరావుపేట : వచ్చే నెల 14న అనకాపల్లి జిల్లాకు పోలవరం కాల్వ ద్వారా గోదావరి జలాలను అందించనున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పాయకరావుపేటలోని పాండురంగ స్వామి దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాయకరావుపేటలో నిర్వహించనున్న జలహారతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నట్లు తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్టును ప్రధాని మోదీ చేతుల మీదగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఓ వైపు పరిశ్రమల ఏర్పాటు మరోవైపు పర్యాటక రంగం అభివృద్ధికి చేయూతనిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. సమర్థులకు పదవులు కేటాయిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, ప్రదీప్, తోట నగేష్, బుజ్జి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం అమలు

**●మంత్రి లోకేష్ సారథ్యంలో విద్యారంగంలో సమూల మార్పులు**

**●అవినీతికి కేంద్రబిందువు జగన్ పాదయాత్ర చేస్తే నమ్మేదెవరు**

**●లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీ మేరకు 'తల్లికి వందనం' కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులుగోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామని చెప్పి, అమలు చేసి చూపిస్తోందన్నారు. తల్లికి వందనం పథకాన్ని అంగన్వాడి, ఆశా వర్కర్లకు వర్తింప చేసినందుకు కృతజ్ఞతగా రూరల్ నియోజకవర్గ అంగన్వాడి, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి కోటిపల్లి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం పాలాభిషేకం నిర్వహించారు. శాసనసభ్యులు గోరంట్ల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ...** గత ఏడాది 10వేల కోట్లకు పైగా వెచ్చించి తల్లికి వందనం అమలు చేసిన ప్రభుత్వం ఈ ఏడాది 67లక్షల మంది విద్యార్థులకు అమలు చేసిందని, తల్లుల ఖాతాల్లో జమచేసిందని తెలిపారు. అసంఘటిత రంగంలో ఉన్న అంగన్ వాడీ, ఆశా వర్కర్ల పిల్లలకు కూడా ఈ పథకం అమలు చేయాలనిప్రభుత్వం నిర్ణయించి కార్యాచరణలో పెట్టిందని ఆయన చెప్పారు. అలాగే కరెంట్ బిల్లులు ఎక్కువ రావడం వలన ఎవరైతే ఈ పథకం నష్టపోతున్నారో వారికి కూడా న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గోరంట్ల చెప్పారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంలో గానీ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో గానీ, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో గానీ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు.

**ఐదేళ్లు వైసీపీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది**

అభివృద్ధి, సంక్షేమం, యువతకు ఉపాధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల చెప్పారు. చేనేత రంగానికి, మత్స్యకారులకు, అది ఇది అని కాకుండా అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు ప్రభుత్వం సాయం చేస్తోందని వివరించారు. గతంలో ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, జగన్ పాదయాత్ర చేస్తానంటే ఎవరు నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. హత్యలు చేసిన వాళ్ళను, బియ్యం దొంగలను, మద్యంమాఫియాను సమర్థించే జగన్ అవినీతికి కేంద్రబిందువని ఆయన విమర్శించారు. ఉదాహరణకు ఎంతమంది పిల్లలుంటే అందరికీ అమ్మవడి ఇస్తానని చెప్పిన జగన్ ఒక బిడ్డకే ఇచ్చాడని ఆయన గుర్తుచేసారు. అది కూడా నాలుగేళ్లు ఇచ్చి ఒక ఏడాది ఎగ్గొట్టాడన్నారు. జగన్ హయాంలో కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్నవి కూడా పోయాయని, పెట్టుబడిదారులు పారిపోయారని ఎమ్మెల్యే గోరంట్ల విమర్శించారు. ఇప్పుడు ఏముఖం పెట్టుకుని ప్రజల్లోకి వస్తారని ఆయన నిలదీశారు.

# నందమూరి బాలయ్య త్వరగా కోలుకోవాలని అభిమానుల ప్రత్యేక పూజలు



మోపిదేవి (చైతన్యరథం): ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామానికి చెందిన ఆయన అభిమానులు శ్రీ దుర్గా సమేత నాగమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు మహిళ కార్యదర్శి మోర్ల జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ క్యాంపెయిన్ విజయవంతం చేయండి

పెద్దాపురం (చైతన్యరథం): కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో జులై 27 నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం, ఇంటింటికీ పార్టీ కార్యక్రమాల నిర్వహణ, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై శనివారం పెద్దాపురం కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గంలో చేపట్టే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప పిలుపునిచ్చారు.

# ఘనంగా హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలు

**● అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, వేద పండితుల మధ్య కేక్ కట్ చేసిన నారా రోహిత్**



హైదరాబాద్(చైతన్యరథం): ప్రముఖ హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలు వందలాది అభిమానుల మధ్య హైదరాబాదులోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో పలువురు సినీ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకుల మధ్య, వేద పండితుల ఆశీర్వచనాలతో నడుమ జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి నారా రోహిత్ అభిమానులు వందలాదిగా హైదరాబాద్ చేరుకుని తమ హీరో పుట్టినరోజుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా నారా రోహిత్ జన్మదిన సందర్భంగా వేద పండితులను తీసుకువచ్చి ప్రత్యేక ఆశీర్వచనాలు ఇప్పించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి హీరో భవిష్యత్తు దేవుడు దీవెనలతో నిండాలి అని ప్రత్యేకమైన పూజలు చేపట్టారు. అభిమాన నటుడు జన్మదిన సందర్భంగా ప్రత్యేకమైన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ చేపట్టగా 120 ప్యాకెట్స్ రక్తాన్ని ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్కు అందజేశారు. అనంతరం అభిమానుల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేశారు. తన అభిమానులు చూపిస్తున్న ప్రేమతో వారితో కలిసి ప్రేమ విందులో పాల్గొని అభిమానులతో కలిసి భోజనం చేశారు హీరో నారా రోహిత్. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వందల మంది అభిమానులను ఒకే వేదిక పైకి తెచ్చి గతంలో ఎన్నడూ లేనట్టుగా తన జన్మదిన వేడుకలను తన జీవితాంతం గుర్తుండిపోయేలా చేసినందుకు ఇలాంటి తీపి గుర్తులను అభిమానులతో పంచుకునేలా మిగిలిపోయేలా చేసినందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అట్లూరి నారాయణరావుకి, తాడికొండ సాయి కృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై చూపిస్తున్న అభిమానం, ప్రేమకు తాను ఎప్పుడూ విధేయుడునయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత భరత్ చౌదరి, చెరుకూరి సుధాకర్, వర్మ, కేఎస్ రామారావు, ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భారత భూషణ్, తెలంగాణ ఎంపీ ఈటల రాజేంద్ర ప్రసాద్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దండి రమేష్, ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్, టీడీపీ నాయకులు పొగాకు జయరాం, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అభిమానులు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగు యువత, నాయకులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి నిజమైన ఆస్తి

**● కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల అవగాహనా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): మహిళల ఆరోగ్యం బాగుంటేనే సమాజం బాగుంటుందని, ఇంటిని ముందుకు నడిపించే స్త్రీ మూర్తులు అనారోగ్యంపాలైతే.. ఆ ఇంటితోపాటు.. సమాజం, తర్వాత రాష్ట్రమే వెనుకబడతాయని శాసనసభ్యులు ప్రత్తిపాట పుల్లారావు తెలిపారు. గ్రామీణ మహిళల ఆరోగ్యంపైనే కుటుంబాల సంక్షేమం ఆధారపడి ఉంటుందన్నారు. శుక్రవారం బొప్పూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన స్వర్ణగ్రామం ఆరోగ్య దర్శిని (మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రత్యేక అవగాహనా శిబిరం) ని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో కలెక్టర్, ప్రత్తిపాటి మాట్లాడారు. అనంతరం వారు స్థానిక అంగన్ వాడీకేంద్రాన్ని పరిశీలించారు.

**ఆడబిడ్డల ఆరోగ్యమే.. కుటుంబానికి మహాభాగ్యం**

ఆడబిడ్డల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి విలువైన ఆస్తి అని, గర్భధారణ, ప్రసవ సమయంలో వారు పడే వేదన మాటల్లో వర్ణించలేనిదన్నారు. మన మనుగడకు కారకులైన మహిళలు ఎంత సంతోషంగా ఉంటే.. ఆ ఇల్లు అంత వృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి చెప్పారు. ఇల్లాలి చదువు...ఇంటికి వెలుగన్నది ఎంత నిజమో. ఆడబిడ్డల ఆరోగ్యం.. ప్రతికుటుంబానికి మహాభాగ్యం అనేది అంతే నిజమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల వ్యక్తిత్వ వికాస, ఆరోగ్యరక్షా కేంద్రాలుగా మారాయన్నారు.

**అత్యవసర సమయాల్లో ప్రత్యేక అవగాహనే రక్షిస్తుంది : కలెక్టర్ కృతికా శుక్లా**

కుక్కలు, పాములు కరిచినప్పుడు, అకస్మాత్తుగా గుండెపోటు సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదాలకు గురైనప్పుడు చేయాల్సిన ప్రాథమిక చికిత్సలు, అవసరమైన వైద్య సహాయంపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఈ విధమైన వైద్యసేవలపై అవగాహన పెంచుకొని, ప్రతి కుటుంబానికి తెలియచేయాలన్నారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.. ప్రత్తిపాటి**

స్వర్ణగ్రామం – ఆరోగ్యదర్శిని కార్యక్రమానంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా స్థానిక అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులు..బాలింతలు.. గర్భిణులకు అందుతున్న సేవలు, పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ప్రత్యేకంగా ముచ్చటించి, కాసేపు వారితో గడిపారు.

# నామినీలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



అమృతలూరు (చైతన్యరథం): లబ్ధిదారుడు మరణించినప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నామినీలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్బాబు అన్నారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు, వేమూరు మండలాలకు చెందిన మల్లిఖార్జునరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రమీల ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల కోసం వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి దరఖాస్తు చేశారు. పరిశీలించిన అధికారులు నలుగురికీ కలిపి రూ.4.31 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. అయితే దురదృష్టవశాత్తు మంజూరైన చెక్కులు అందుకునేలోపే వారు మరణించడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన సాయాన్ని నామినీల పేర్లపై విడుదల చేయాలని ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి మరోసారి ప్రత్యేక సిఫార్సు చేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు నామినీల పేర్లపై కొత్త చెక్కులను మంజూరు చేశారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నామినీలకు చెక్కులను అందజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణం కాకానినగర్‌లోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజల వద్దకే నేరుగా పాలన అందించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటికి పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సౌమ్య హామీ ఇచ్చారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి... శ్రేణులకు వై.వి.బి పిలుపు



పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం, పునాదిపాడులో స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న మంత్రి నారా లోకేష్‌బాబు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం కాటూరు, కలవపాముల, బొల్లపాడు గ్రామాల్లో స్థానిక టీడీపీ నాయకులతోపాటు పర్యటించిన రాజేంద్రప్రసాద్... పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్రతో ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. మంత్రిగా అధునాతన విద్యను పిల్లలకు అందిస్తూ, ఐటీ శాఖ మంత్రిగా పలు కంపెనీలను ఆంధ్ర రాష్ట్రానికి తీసుకువస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి చేదోడు నారా లోకేష్‌బాబు ఉంటున్నారని, అలాంటి యువనాయకులు మన పెనమలూరు నియోజకవర్గం వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వై.వి.బి రాజేంద్రప్రసాద్ కోరారు.

## కాపు జాతి హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత ముద్రగడ

**●త్వరలో విజయవాడలో ముద్రగడ పద్మనాభం విగ్రహావిష్కరణ : బొండా ఉమామహేశ్వరరావు**




గుంటూరు (చైతన్యరథం): గుంటూరులో కాపు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముద్రగడ్డ పద్మనాభం సంస్మరణ సభలో ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని మహానేత ముద్రగడ్డ పద్మనాభంకి ఘన నివాళులు అర్పించారు. తఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ముద్రగడ్డ పద్మనాభం మరణం కాపు జాతికి తీరని లోటని, కాపు సామాజిక వర్గం హక్కులు, ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం ఆయన చివరి శ్వాస వరకు అహర్నిశలు పోరాడిన మహానేత అని కొనియాడారు, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేగా అనేక పదవులు నిర్వహించినప్పటికీ, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ హితానికే ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని, కాపు రిజర్వేషన్లు, విద్యా అవకాశాలు, రాజకీయ ప్రాధాన్యత, సామాజిక న్యాయం వంటి అంశాలపై ముద్రగడ్డ పద్మనాభం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కాపు సామాజిక వర్గానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని బొండా ఉమ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో, శాంతియుతంగా హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్వరలో విజయవాడలో మహానేత ముద్రగడ్డ పద్మనాభం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## 'నవ గుంటూరు - గ్రీన్ గుంటూరు'తో దేశానికే ఆదర్శ నగరంగా గుంటూరు

**●పార్లమెంట్ పరిధిలో 1.20 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం**

**●ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్... ప్రత్యేక యాప్‌తో నిరంతర పర్యవేక్షణ**

**●ప్లాస్టిక్ రహిత, పచ్చదనంతో నిండిన వికసిత్ భారత్ మోడల్ సిటీగా గుంటూరు**




గుంటూరు (చైతన్యరథం): నగరాన్ని రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల్లో దేశానికే ఆదర్శవంతమైన "వికసిత్ భారత్" మోడల్ నగరంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం "నవ గుంటూరు", "గ్రీన్ గుంటూరు" కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని కేంద్ర కమ్యూనికేషన్స్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కలెక్టర్ సాయి కాంత్ వర్మ ఆధ్వర్యంలో గుంటూరులో ఏర్పాటు చేసిన నవ గుంటూరు – గ్రీన్ గుంటూరు కార్యక్రమానికి పెమ్మసాని శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతం గుంటూరు ప్రాంతంలో గ్రీన్ కవర్ కేవలం 7.2 శాతం మాత్రమే ఉందన్నారు. నగర విస్తరణ, రహదారుల అభివృద్ధి కారణంగా చెట్ల సంఖ్య తగ్గిన నేపథ్యంలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. జిల్లా కలెక్టర్, గుంటూరు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో "నవ గుంటూరు", "గ్రీన్ గుంటూరు" కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో 1.20 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్, CSR నిధులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. దాదాపు 90 వేల మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు. కనీసం మూడు అడుగుల ఎత్తు ఉన్న మొక్కలను మాత్రమే నాటడం ద్వారా వాటి మనుగడను నిర్ధారిస్తున్నామని పేర్కొన్నారు. మిషన్ జీరో ప్లాస్టిక్ కార్యక్రమం ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడంపై జరిమానాలు విధించే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నగరవనం పనులు వచ్చే నెలలో ప్రారంభం

**● పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలం, వేదాద్రి రోడ్డులో జయంతిపురం సమీపంలోని ఫారెస్ట్ భూమిలో సెంట్రల్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నగరవనం మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. జయంతిపురం సమీపంలో 50 హెక్టార్లలో ఈ నగరవనం ఏర్పాటు కానుందని ఆయన వివరించారు. ఈ నగరవనంలో భాగంగా వివిధ రకాల వృక్షజాతులతో పాటు, ప్రజలు వాకింగ్ చేసేందుకు వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ చేసేందుకు ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. చిన్నారుల కోసం వివిధ రకాల ఆట వస్తువులు, పిల్లలకు ఇష్టమైన యంత్రాలతో పాటు ఓపెన్ జిమ్ కూడా అందుబాటులోకి రానుంది. నగరవనం ప్రవేశ ద్వారం వద్ద అటవీ వాతావరణం ప్రతిబింబించేలా స్వాగత ఆర్చ్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో సహజంగా కనిపించే పక్షులు, జంతువులను కూడా ఇందులో పొందుపరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలందరికీ అన్ని విధాలుగా ఉపయోగపడేలా ఈ నగరవనాన్ని తీర్చిదిద్దుతున్నామని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి నగరవనం మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు బండ్ల జాన్ ప్రకాష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావత్ శీను నాయక్, ఫారెస్ట్ ఆఫీసర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**● ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వినుకొండ కొండపైకి లక్షలాదిమంది భక్తులు తరలిరావడం ఎంతో సంతోషకరమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, మజ్జిగ, ప్రసాదాలు మరియు ఘనంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులు, ఎండోమెంట్ ఈవో సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శివరామప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు అచ్చుత కోటేశ్వరరావు మరియు వారి బృందానికి, అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, రానున్న ఆరు నెలల్లో దేవుని ప్రాణప్రతిష్ఠతో పాటు ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. సీతాదేవి జాడను జటాయువు ద్వారా శ్రీరామచంద్రుడు "విన్న కొండ" కాబట్టి ఇది వినుకొండగా ప్రసిద్ధి చెందిందని, శ్రీరాముడే స్వయంగా ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించడం వల్ల హరిహరుల అభేద భావానికి ఈ పుణ్యక్షేత్రం ప్రతీకగా నిలుస్తోందని ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం పట్టణంలో పలుచోట్ల మజ్జిగ,పులిహోర, మెడికల్ క్యాంపులను ప్రారంభించారు.డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరవోలులో బసవతారకం జయంతి వేడుకలు



పామర్రు (చైతన్యరథం): కృష్ణా జిల్లా పామర్రు మండలం కొమరవోలులో నందమూరి బసవతారకం శత జయంతి వేడుకలు నిర్వహించారు. నందమూరి మోహనకృష్ణ, కుటుంబ సభ్యులు కొమరవోలులోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళు అర్పించారు. ఆమె జన్మించిన గృహంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయంలో నందమూరి కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించింది. మాతృమూర్తి బసవతారకం పుట్టినరోజున స్వగ్రామానికి రావడం సంతోషంగా ఉందని మోహనకృష్ణ అన్నారు. "శత జయంతిని పురస్కరించుకొని బసవ తారకం, ఎన్టీఆర్ పేరిట ట్రస్టు ప్రారంభించాం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. పేదలకు విద్య, వైద్యం అందించడమే ట్రస్ట్ లక్ష్యం. మొదటిసారి నాయనమ్మ ఊరు రావడం గర్వంగా ఉంది" అని నందమూరి రూప తెలిపారు.

# ఒకే కుటుంబంలో ఐదుగురికి తల్లికి వందనం

## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు



బుచ్చిరెడ్డి పాలెం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా ఒక్కరికీ మాత్రమే అమ్మవడి క్రింద రూ.13 వేలు మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ తల్లికి వందనం క్రింద ఒక్కొక్కరికీ రూ.13 వేలు ఇచ్చారు. కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డి పాలెం కి చెందిన సర్వున్నిసా కు అయిదుగురు పిల్లలు. వారందరూ బుచ్చిరెడ్డి పాలెం లోని ఉర్దూ స్కూల్లో చదువుతున్నారు. ఆ ఐదుగురు పిల్లలకు సంబంధించి తల్లికి వందనం క్రింద ఒక్కరికీ రూ.13 వేలు చొప్పున ఐదుగురికి కలసి రూ.65 వేల రూపాయలు వారి తల్లి సర్వున్నిసా ఖాతాలో పడ్డాయి. ఈ సందర్భంగా సర్వున్నిసా నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయానికి తమ పిల్లలతో సహా వచ్చి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పీటీఎంతో బాలల భవిష్యత్తుకు బంగారు బాట

## శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడి

తిరుపతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమానికి తిరుపతిలోని మంగళం జడ్పీ హైస్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు శాప్ చైర్మన్ రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ, మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం మరింత బలపడటంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో "తల్లికి వందనం" పథకం కింద ఒక్క బిడ్డకే ప్రయోజనం కల్పించగా, ప్రస్తుత ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఆ పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, ఆడబిడ్డల భద్రత కోసం పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులు నిర్వహించడం కూడా ప్రశంసనీయమైన కార్యక్రమమని రవి నాయుడు కొనియాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార భోజనం నాణ్యంగా ఉండటంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోటా వాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల వసతుల పరిశీలన

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడి వసతులను ముందస్తుగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన తరగతి గదులు, వసతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భోజనశాల తదితర ఏర్పాట్లను ఎమ్మెల్యే గారు క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



# విద్యను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన సీఎం చంద్రబాబు

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ విద్యను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలకు నూతన దిశను చూపిస్తున్నాయని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు అన్నారు. నెల్లూరు నగరంలోని, సంతపేట, మోడల్ గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టార్ రేటింగ్ విధానం, డిజిటల్ విద్య, ఫౌండేషన్ లెర్నింగ్, ఆధునిక మౌలిక వసతులు, మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ వంటి సంస్కరణల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నెల్లూరు నగరంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు ఉచిత సైకిళ్లు, పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, 'తల్లికి వందనం' వంటి సంక్షేమ కార్యక్రమాలు విద్యాభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో 49వ డివిజన్ టీడీపీ నాయకులు ఖాదర్ బాషా, 49 డివిజన్ అధ్యక్షులు బండి ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సుస్థిర వ్యవసాయంతోనే పర్యావరణ పరిరక్షణ

## యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్సన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): బోయలపల్లి గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా రైతు పొలంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్సన్ బాబు, మార్కాపురం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్. సువార్త, యర్రగొండపాలెం ఏపీఓ పాల్గొని రైతులకు ఉద్యానవన సాగు, పర్యావరణ పరిరక్షణ సుస్థిర వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ్ రెడ్డి, బోయలపల్లి సర్పంచ్ పాలడుగు వెంకట కోటయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే మా అజెండా

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని కలివెలపాలెం గ్రామంలో 4 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో కలివెలపాలెం గ్రామం నుండి మాదరాజుగూడూరు గ్రామ ప్రధాన రహదారిని మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 850 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయన్నారు. మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామన్నారు. కలివెలపాలెం మరియు మాదరాజుగూడూరు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన రహదారిని నిర్మించేందుకు 4 కోట్ల 90లక్షల రూపాయలతో నిర్మించేందుకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్ అండ్‌బీ మంత్రి జనార్దన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో జెడ్.పి. కో ఆప్షన్ మెంబెర్ అల్లాబక్షు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, కలివెలపాలెం పి.ఎ.సి.యస్. సొసైటీ ఛైర్మెన్ చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నాయకులు వేదిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కుంచనపల్లి శివ కుమార్, మాదరాజుగూడూరు మాజీ సర్పంచ్ సి.హెచ్. వెంకటేశ్వర్లు యాదవ్, మాదరాజుగూడూరు పీఏసీఎస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, టీడీపీ నాయకులు రమేష్ రెడ్డి, సుహర్షన్ రెడ్డి, హజరత్ యాదవ్, వెంకట శేషయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, యదనపర్తి శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట రమణయ్య, శ్యామయ్య, సుబ్బరామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పోతయ్య, కామయ్య, వెంకయ్య, గుత్తం భాస్కర్, శేషా రెడ్డి, కేశవులు, విజయ్, మల్లి, మురళి, భాస్కర్, మధు, శీనయ్య, కోళ్ల శివప్రసాద్, వెంకట కృష్ణయ్య, మస్తానయ్య, నాగరాజ, కిషోర్, జడ రవి, జగదీశ్, రాజేష్, లేబూరు శంకరయ్య, చెంచు కృష్ణయ్య, షేక్ అల్లాబాషా, మీరామొహిద్దీన్, షేక్ కాలే, షుకూర్, చాంద్ బాషా, వెంకటయ్య, వెంకట రావు, కే. శివ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం... ఇంటింటా ఆనందం!

## రామగిరి మండలం కేజీ కుంటలో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): తల్లికి వందనం పథకం అందరికీ అందడంతో.. ప్రతి విద్యార్థి ఇంటా ఆనందం కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేజీకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సమీపంలోని కే.జీ.కుంట రోడ్డు నుంచి అక్కమ్మ అమ్మవార్ల దేవస్థానం వరకు 20 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆత్మీయ భేటి నిర్వహించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు బడికి వెళ్తున్నారు. వారికి తల్లికి వందనం పథకం అందిందా అని ఆరా తీశారు.

వెంకటాపురం గ్రామానికి చెంది లక్ష్మి, సాలక్క అనే మహిళలు తమకు నలుగురు పిల్లలు చొప్పున ఉన్నారని.. వారికి ఒక్కొక్కరికి 13వేల చొప్పున 52వేల రూపాయలు అందిందన్నారు. అలాగే ముగ్గురు, ఇద్దరు పిల్లలు ఉన్న వారు సైతం తమకు 26వేలు, 39వేలు అందిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండూ కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇక సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ఈ రోజు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అందిందని విద్యార్థుల తల్లిదండ్రులు దీనిపై ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం ఇది అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు డిజిటలైజేషన్ శిక్షణ : మంత్రి ఆనం




ఆత్మకూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరులో జరిగిన ఈ కార్యక్రమంలో మై టీడీపీ యాప్ వినియోగం, కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం, వాటికి సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేసే విధానంపై పార్టీ కేడర్‌కు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు, లబ్ధిదారుల అభిప్రాయాలు, కార్యక్రమాల ఫొటోలు, వీడియోలు, ప్రచార వివరాలను మై టీడీపీ యాప్‌లో క్రమబద్ధంగా నమోదు చేయాలని సూచించారు.. డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకొని ప్రభుత్వ సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త యాప్ వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకొని, పార్టీ కార్యక్రమాలను మరింత చురుగ్గా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో మై టీడీపీ యాప్‌లో లాగిన్ కావడం, సంక్షేమ పథకాల ప్రచార వివరాలను అప్‌లోడ్ చేయడం, లబ్ధిదారుల సమాచారాన్ని నమోదు చేయడం, కార్యక్రమాల పురోగతిని పరిశీలించడం వంటి అంశాలను డిజిటల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, ఐటీ విభాగం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుందర నగరంగా నెల్లూరు

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే దిశగా ముత్తుకూరు గేట్ సెంటర్‌లోని సర్వేపల్లి కాలువ వద్దున ఉన్న స్థలాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని బ్యూటిఫికేషన్ ద్వారా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వీఆర్‌సీ మైదానంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.తర్వాత సంతపేటలోని ఆరణి కందప్ప మేస్త్రి సత్రంలో రూ.3.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్రం ఈఓ ఉషారాణి, పాలకమండలి చైర్మన్ మహేష్, కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులకు ఐడీ కార్డులు అందజేసిన మంత్రి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరణి కందప్ప మేస్త్రీ వంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న సత్రంలో ప్రజలకు ఉపయోగపడే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంతపేట రద్దీ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది పాదచారులు, వ్యాపారులు, విద్యార్థులు, సెంట్ జోసెఫ్ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. గంటకు వెయ్యి లీటర్లు, రోజుకు ఐదువేల లీటర్ల వరకు శుద్ధి చేసిన తాగునీటిని అందించే ఈ ప్లాంట్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని చెప్పారు. 1972లో దేవాదాయ శాఖలో విలీనమైన తర్వాత కూడా సత్రం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని, ప్రతి ఏడాది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా రూ.14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు, రూ.28 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యమని, 2029 నాటికి జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం, ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే సమాజంలో మరింత మంచి మార్పు తీసుకురావచ్చని మంత్రి అన్నారు. మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, టీడీపీ నేతలు పుట్టా అజయ్, ధర్మవరపు సుబ్బారావు పాల్గొన్నారు.



# రెండేళ్ల సంక్షేమాభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దాం

## పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

ధర్మవరం (చైతన్యరథం): ఈనెల 27వ తేదీ నుంచి జరగనున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో కార్యకర్త దగ్గర నుంచి ప్రతి నాయకుడు హాజరు కావాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ధర్మవరం, ఎర్రగుంటలోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి కార్యక్రమం గురించి శ్రీరామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల అరాచకపాలనలో రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో కూరుకుపోయినప్పటికీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. అదే సమయంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. తాజాగా తల్లికి వందనం ద్వారా 67లక్షల మందికి పైగా విద్యార్థులకు 10వేల 120కోట్ల రూపాయలు అందజేశారన్నారు. దీని వలన ప్రతి ఇంటా లబ్ధి జరిగిందన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు మనం చేస్తున్నా.... దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డామన్నారు. అందుకే రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఈ నెల 27నుంచి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కింది స్థాయి కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ప్రతి గడప వద్దకు వెళ్లి మనం చేసిన కార్యక్రమాల గురించి కనీసం 5నిమిషాలు ఉండి వివరించాలని సూచించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గంలో పలు ప్రాంతాల వారికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి మండలంలో నలుగురికి, ముదిగుబ్బ మండలంలో మరో ఇద్దరికి రూ.3.80లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ రెండేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలో 421మందికి 2 కోట్ల 70 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గం తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..

ప్రవాసాంధ్ర
NRI TDP
చైతన్యరథం



# కువైట్‌లో ప్రవాసాంధ్రులకు అండ

**వారికి సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యం కల్పించడమే లక్ష్యం**

**ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ రీజనల్ కమిటీ కో-ఆర్డినేటర్ల సమావేశంలో నేతలు**

**కువైట్:** కువైట్‌లో ఏపీఎన్ఆర్‌టీ కో–ఆర్డినేటర్ల ముఖ్య సమావేశం గల్ఫ్ రీజనల్ కో–ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్‌రావు సారథ్యంలో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. గల్ఫ్ రీజనల్ కో–ఆర్డినేటర్లు మాలేపాటి సురేష్‌బాబునాయుడు, కంచన శ్రీకాంత్‌బాబు, ఎన్ఆర్ఐ టీడీపీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షురాలు రషీదా బేగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇటీవల నూతనంగా నియమితులైన ఏపీఎన్ఆర్‌టీ కో–ఆర్డినేటర్లతో పాటు టీడీపీ, జనసేన కీలక నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రవాసాంధ్రులందరికీ సంక్షేమం అందాలి: సుధాకర్‌రావు**

కుదరవల్లి సుధాకర్‌రావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్‌టీ ద్వారా ప్రవాసాంధ్రుల కోసం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు కువైట్‌లో ఉన్న ప్రతి ఒక్క ఆంధ్రుడికీ తెలిసేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్‌టీలో ముఖ్య కార్యక్రమాలైన సభ్యత్వ నమోదు, 'ప్రవాసాంధ్ర భరోసా' బీమా పథకాలను విస్తృతంగా ముందుకు తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ (ఫిర్యాదులు/ సమస్యలు) వచ్చినప్పుడు ఏపీఎన్ఆర్‌టీ సెంట్రల్ ఆఫీస్ అప్పగించిన బాధ్యతలను స్వీకరించి, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. మరో కో–ఆర్డినేటర్ మాలేపాటి సురేష్‌బాబు గ్రీవెన్స్ ద్వారా ప్రవాసులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను సుదీర్ఘంగా వివరించారు.

**31 మంది కో-ఆర్డినేటర్ల సేవలు: కంచన శ్రీకాంత్‌బాబు**

కంచన శ్రీకాంత్‌బాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం కువైట్‌లో ఏపీఎన్ఆర్‌టీ కో–ఆర్డినేటర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. వీరందరూ సమన్వయంతో పనిచేస్తూ కువైట్‌లో నివాసముంటున్న తెలుగు వారికి ఏ కష్టం వచ్చినా అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.

**మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి: రషీదా బేగం**

ముఖ్య అతిథి రషీదా బేగం మాట్లాడుతూ.. కువైట్‌లో ఉన్న మహిళా కార్మికులు, ప్రవాసాంధ్ర మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మహిళలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కువైట్‌లోని తెలుగు మహిళలందరితో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని వెల్లడించారు.









# తెలుగు డ్రైవర్ 'రియల్ హీరో'

**బాండీ బీచ్ కాల్పుల ఘటనలో 20 మందిని కాపాడిన రెహ్మాత్ పాషా**

**ఆయనకు ఆస్ట్రేలియా శాశ్వత నివాస హోదా కల్పిస్తూ ఆ దేశ ప్రభుత్వం సంచలన నిర్ణయం**

**సిడ్నీ:** ఆస్ట్రేలియాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బాండీ బీచ్‌లో గతేడాది డిసెంబరు 14న ఐసిస్ సానుభూతిపరులు మారణ హోమానికి పాల్పడ్డ సంగతి తెలిసిందే. ఆ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ రెహ్మాత్ పాషా అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించారు. ప్రాణాలకు తెగించి 20 మంది పర్యాటకుల ప్రాణాలను కాపాడారు. ఆయన చూపిన తెగువ, మానవత్వానికి మెచ్చి ఆస్ట్రేలియా ప్రభుత్వం శాశ్వత నివాస హోదా కల్పిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది.

**అసలేం జరిగింది...**

బాండీ బీచ్‌లో హనుక్కా వేడుకలు జరుపుకుంటున్న స్థానిక యూదులు లక్ష్యంగా ఇద్దరు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అప్రమత్తమైన రెహ్మాత్ పాషా క్షతగాత్రులను కాపాడాలని నిర్ణయించుకున్నారు. క్షతగాత్రులను చెట్లు, బెంచీలు, స్టీల్ కిచెన్ నిర్మాణాల వెనుకకు ఈడ్చుకెళ్లారు. రక్తపు మడుగులో ఉన్నవారిని అంబులెన్సుల వరకు తరలించడంలోనూ



కీలక పాత్ర పోషించారు. కానీ ఆ తర్వాత పాషా పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీడీఎస్‌వో) బారినపడ్డారు. దీంతో తాత్కాలికంగా క్యాబ్ డ్రైవర్ ఉద్యోగానికి సైతం దూరమయ్యారు. దీనిపై స్పందించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం... పాషాకు ఆర్థిక సాయం, వైద్య చికిత్స, కౌన్సిలింగ్ అందించింది. తాజాగా ఆస్ట్రేలియా మంత్రి టోనీ బర్క్ స్వయంగా పాషాకు ఫోన్ చేసి పర్మనెంట్ రెసిడెన్సీ మంజూరు చేస్తున్నట్టు, 'ఓజెడ్ బ్రేవరీ అవార్డు కోసం సిఫార్సు చేసినట్టు తెలిపారు. పాషా పేరును ఇప్పటికే పలు సాహస అవార్డులకు నామినేట్ చేశారు. అంతే కాకుండా ఘటన సమయంలో ఆయన ధరించిన టోపీని సిడ్నీ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచాలని ఆస్ట్రేలియా అధికారులు నిర్ణయించారు.

కాగా ఈ మారణ హోమానికి పాల్పడ్డ సాజిద్, నవీద్ హైదరాబాదీలే కావడం గమనార్హం. పోలీసుల ఎదురుకాల్పుల్లో సాజిద్ మృతి చెందగా నవీద్ జైల్లో ఉన్నాడు.

**ఖతార్‌లో భారత నూతన రాయబారిగా**

# శ్రీకర్ రెడ్డి

**తెలుగు వ్యక్తిని నియమిస్తూ కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన**

**న్యూఢిల్లీ:** ఖతార్‌లో భారత నూతన రాయబారి (అంబాసిడర్)గా తెలుగు వ్యక్తి, సీనియర్ దౌత్యవేత్త కె.శ్రీకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం ఖతార్ రాయబారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విపుల్ స్థానంలో ఆయన త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. 2001 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీకర్ రెడ్డి ప్రస్తుతం అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత కాన్సుల్ జనరల్‌గా సేవలందిస్తున్నారు. విదేశాంగ శాఖలో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన ఆయనకు దౌత్య రంగంలో సుదీర్ఘ అనుభవం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రీకర్ రెడ్డి ఉన్నత విద్యను వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాలలో అభ్యసించి ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ సాధించి ఐఎఫ్ఎస్‌కు ఎంపికయ్యారు. గతంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగా కూడా సేవలందించి ప్రజాదరణ పొందిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు.





## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రధానమంత్రి సూచన మేరకు రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి.. ధార్వాడ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రిగా ఉన్నారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ అధ్యక్షుడిగానూ సేవలందిస్తున్నారు.

## ఇది ప్రజాస్వామ్య విజయం: వాంగ్‌చుక్



విద్యార్థుల డిమాండ్లకు కేంద్రం అంగీకరించటం ప్రజాస్వామ్య విజయం అని ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందిస్తూ.. ఇప్పటికైనా విద్యారంగంలో సంస్కరణలు తేవాలన్నారు. ఇకపై కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, దేశంలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలపై ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేస్తూ గత జూన్ 28న వాంగ్‌చుక్ నిరాహార దీక్షను ప్రారంభించారు. ఆయన సాగిస్తున్న దీక్ష 21వ రోజుకు చేరుకోగా.. ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుండడంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 18న బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమించిన ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేదీన ఆయన దీక్ష విరమించారు. ఆయనకు మద్దతుగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు తీవ్ర ఉద్రిక్తకరంగా మారాయి. దీంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలై పరిస్థితులు ఉద్రిక్తకరంగా మారిన సంగతి తెలిసిందే.

## వరదలతో అసోం అతలాకుతలం

వరదలతో అసోం అతలాకుతలం అవుతోంది. శుక్రవారం నుంచి శనివారం వరకు మరో 14 మంది ప్రాణాలు కోల్పోవడంతో, వరదల కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 61కి చేరింది. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాల్లో 7,05,100 మందికి పైగా ప్రజలు వరద ప్రభావానికి గురయ్యారు. తాజాగా చరైదేవ్ జిల్లాలో ఏడుగురు, శివసాగర్‌లో ఆరుగురు, జోర్హాట్‌లో ఒకరు వరద నీటిలో మునిగి మరణించారు. రాష్ట్రంలో సుమారు 856 గ్రామాలు నీటమునిగాయి. 56,606 హెక్టార్లకు పైగా వ్యవసాయ భూమి దెబ్బతిన్నది. రవాణా వ్యవస్థ, రహదారులు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దిఖ్, ధన్సిరి, కుషియారా నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది.



# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### - యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు వెల్లడి

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థుల కీలక డిమాండ్ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా ప్రధాన్ స్పందిస్తూ..యువత ఆకాంక్షలను తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు. లేఖ ద్వారా ఆయన పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, రాజీనామా నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను దేశ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు.

**లేఖలోని ముఖ్యాంశాలు**

గత మే 3న జరిగిన నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించగానే ప్రభుత్వం తక్షణమే స్పందించిందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. కేసును సీబీఐ విచారణకు అప్పగించి, పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించేందుకు తేదీలను ప్రకటించామని చెప్పారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21న 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు పునఃపరీక్షను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. జులై 16న విడుదల చేసిన ఫలితాల్లో పేద వర్గాలకు చెందిన అనేక మంది ప్రతిభావంతులైన



విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని లేఖలో పేర్కొన్నారు.

తొలి రోజు నుంచే ఈ ఘటనకు తానే పూర్తి బాధ్యత వహించానని, పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు పాడవకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

రాజీనామా నిర్ణయానికి అసలు కారణం జంతర్-మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు, గత 10 రోజులుగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై ధర్మేంద్ర ప్రధాన్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, వారి విలువైన సమయాన్ని చదువు, కెరీర్‌పై మాత్రమే కేటాయించాలని ఆకాంక్షించారు. ఈ ఆందోళన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదని, దేశ ఐక్యత దెబ్బతినకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. యువతను కొందరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని లేఖలో పేర్కొన్నారు.

కృతజ్ఞతలు

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగానికి సేవ చేసే అవకాశం లభించిందని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశానికి సేవ చేయడం తన అదృష్టమని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శ్రీజగన్నాథుని ఆశీస్సులతో భవిష్యత్తులోనూ భారత్ మాత, ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

రాజీనామా ప్రకటన వచ్చిన అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా.. ధర్మేంద్ర ప్రధాన్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్‌ను అమిత్ షా ప్రశంసించారు. దేశ విద్యా వ్యవస్థలో ధర్మేంద్ర ప్రధాన్ ఎన్నో సంస్కరణలు తెచ్చారని కొనియాడారు. విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని అన్నారు.

**మోదీ, అమిత్ షా అత్యవసర సమావేశం..**

ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా అత్యవసరంగా భేటీ అయ్యారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తదనంతర పరిణామాలు, దేశ రాజధానిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, క్యాబినెట్‌లో మార్పులపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని మోదీ నివాసంలో ఈ భేటీ జరిగింది.

# డిమాండ్లు నెరవేరాయి, ఉద్యమం విరమిస్తున్నాం: సీజేపీ

నీట్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్తులోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు.



**కేసులు ఎత్తేస్తాం: జేపీ నడ్డా**

నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్తులో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు.

# ఇది విద్యార్థుల విజయం: దీప్కే

నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయటంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుందన్నారు. దీన్ని మహాత్మా గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిదీ.



ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదన్నారు.

విద్యావ్యవస్థపై లోపాలను ఎత్తిచూపుతూ పుట్టుకొచ్చిన పార్టీనే సీజేపీ. సరిగ్గా రెండు నెలల క్రితం అభిజీత్ దీప్కే దీనిని ఏర్పాటు చేశారు. కొన్ని గంటల్లోనే ఇంటర్నెట్‌లో దాని పేరు మారుమోగిపోయింది. తర్వాత నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ తో దీప్కే జంతర్ మంతర్ వద్ద ప్రారంభించిన నిరసనలకు భారీ సంఖ్యలో యువత స్పందించింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నిరసన వేదికవద్దకు వచ్చి మద్దతు తెలిపారు. జులై 20న 'చలో పార్లమెంట్' మార్చ్‌ను అడ్డుకునేందుకు పోలీసులు, భద్రతాదళాలు చేపట్టిన లాఠీచార్జ్, ఇతర చర్యల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. అయినప్పటికీ ప్రధాన్ రాజీనామా నుంచి సీజేపీ వెనక్కి తగ్గకపోవడంతో ప్రభుత్వం దిగిరావాల్సి వచ్చింది. ఈ పరిణామాల్లో కీలకంగా వ్యవహరించిన 30 ఏళ్ల దీప్కే.. మహారాష్ట్రలోని పుణెలో జర్నలిజం చదివారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ చేశారు.

# హెచ్-1బీ వీసాలు మూడేళ్లు నిలిపేయాలి

## - సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుడి బిల్లు

ఇప్పటికే అమెరికాలో హెచ్-1బీ వీసాలపై దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడదని కోరారు. 'ఎండ్ హెచ్-1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు.




"కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్-1బీ విధానాన్ని తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్-1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మూడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు.

కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్-1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికా కు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి.

### లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

విదేశీ వృత్తి నిపుణులు హెచ్1బీ వీసాలకు లక్ష డాలర్ల ఫీజు విధింపు విషయంలో అధ్యక్షుడు ట్రంప్‌నకు మళ్లీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఫీజులు చట్టబద్ధం కాదంటూ ఇటీవల దిగువ న్యాయస్థానం తీర్పుపై స్టే ఇచ్చేందుకు అప్పీల్స్ కోర్టు నిరాకరించింది. దీనిపై స్టే ఇవ్వకపోవడం వల్ల దేశానికి వచ్చే నష్టం ఏంటో తెలియజేయడంలో ట్రంప్ యంత్రాంగం విఫలమయ్యిందని పేర్కొంది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు దీనిపై నిర్ణయం తీసుకోలేరని పేర్కొంది.

విదేశాల్లో ఉండి అమెరికా తాత్కాలిక వలస వీసా అయిన హెచ్1బీకి ఎంపికైన వారు లక్ష డాలర్ల ఫీజును చెల్లించాలని గత ఏడాది సెప్టెంబరులో ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని సవాలు చేస్తూ 20 రాష్ట్రాల అటార్నీ జనరళ్లు బోస్టన్ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాటిని విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్.. లక్ష డాలర్ల ఫీజు చట్ట విరుద్ధమని ప్రకటించారు. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకపోవడంతో దానిని చట్ట విరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని తీర్పు చెప్పారు. దీంతో ట్రంప్ యంత్రాంగం అప్పీల్స్ కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# అమెరికా ఒత్తిళ్లకు లొంగేది లేదు: ఇరాన్

అమెరికా తెస్తున్న ఒత్తిడి, బెదిరింపు రాజకీయాలకు ఇరాన్ ఎప్పటికీ తలొగ్గదని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. కిర్గిజిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ' విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరాన్-అమెరికా మధ్య చర్చలు నిలిచిపోవడానికి అమెరికా నిరంతరం ఉపయోగిస్తున్న 'బెదిరింపులు, బలవంతపు ఒత్తిళ్ల ధోరణి' ప్రధాన సమస్య అని అరాగ్చీ విమర్శిం చారు. 'ఇరాన్ ప్రజల ప్రయోజనాలను, హర్ముజ్ జలసంధిలో దేశ ప్రయోజనాలను కాపాడుకోవడం మా ప్రాథమిక లక్ష్యం. బెదిరింపులకు మేము భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.




షాంఘై సహకార సంస్థ'.. ఒక ప్రగతిశీల సంస్థ అన్నారు. అంతర్జాతీయ సంబంధాలపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న అమెరికా, పాశ్చాత్య దేశాల ఏకపక్ష వైఖరిని సభ్య దేశాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ లతో పాటు పాకిస్తాన్, ఈజిప్ట్, ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్ మంత్రులతో అరాగ్చీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

ఒకవైపు దౌత్యపరమైన ప్రకటనలు వస్తుండగానే, మరొకవైపు అమెరికా-ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. ఇరాన్ మిలిటరీ లక్ష్యాలపై తమ దళాలు వైమానిక దాడులు పూర్తి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. కాగా, బందర్ అబ్బాస్ ప్రాంతంలో జరిగిన ఈ దాడుల్లో కనీసం ఇద్దరు గాయపడ్డారు. అలాగే ఇరాన్ గ్యాస్‌ను తరలిస్తోందన్న అనుమానంతో ఒమన్ సముద్రంలోకి ప్రవేశిస్తున్న ఒక ట్యాంకర్ నౌకపై అమెరికా రెండు మిస్సైళ్లతో దాడి చేసింది.

# ఫ్రాన్స్, స్పెయిన్ సరిహద్దుల్లో కార్చిచ్చు..

ఫ్రాన్స్, స్పెయిన్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఈ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. ఈ క్రమంలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. ఇప్పటి వరకు దాదాపు 2 లక్షల మంది స్థానిక ప్రజలను ఇళ్లు ఖాళీ చేయించి..




సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఇరుదేశాల అధికారులు వెల్లడించారు. మంటలు ఆర్పడానికి వందల సంఖ్యలో అగ్నిమాపక బృందాలు కృషి చేస్తున్నాయి. రంగంలోకి దిగిన ఫ్రాన్స్ సైన్యం హెలీకాప్టర్ల నుంచి కొన్ని వేల లీటర్ల నీటిని గుమ్మరిస్తూ.. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది.

కార్చిచ్చును నియంత్రించేందుకు సాయం చేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్.. యూరోపియన్ యూనియన్‌ను కోరారు. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ సమీపంలో మంటలు తీవ్రంగా ఎగసిపడుతుండడంతో వాటిని అదుపు చేయడం సాధ్యం కావట్లేదని.. వాతావరణ పరిస్థితుల కారణంగా అడ్డంకులు తప్పట్లేదని అధికారులు పేర్కొన్నారు. ఓ ట్రాక్టర్ డ్రైవర్ శుక్రవారం అటవీ ప్రాంతానికి సమీపంలో అంటించిన మంట కార్చిచ్చుగా మారిందని స్పానిష్ పోలీసులు పేర్కొన్నారు. సైన్యం కూడా సహాయక చర్యల్లో పాల్గొంది. స్పెయిన్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.



## తీవ్రమైన సైనికచర్యపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..

అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో పశ్చిమాసియా రణరంగంగా మారిన పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రోజుకో కొత్త ప్రకటన చేస్తున్నారు. చర్చల అంశాన్ని ఇరాన్ సీరియస్‌గానే పరిగణిస్తోందని తాజాగా పేర్కొన్నారు. అందుకే ఆ దేశంపై భీకర దాడులు చేయాలా.. వద్దా.. అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. భీకర దాడుల అంశంపై ఉన్నతస్థాయి అధికారులతో ట్రంప్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తోన్న నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. ప్రస్తుతం మేం వారితో చర్చలు జరుపుతున్నాం. చర్చలను వారు సీరియస్‌గా తీసుకుంటున్నారు. మా వైపు నుంచి క్షిపణులు లోడ్ చేసే ఉన్నాయి. యుద్ధం ముగించడానికి రెండు అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు చేస్తోన్న దాడుల తీవ్రత పెంచి, ఇరాన్‌ను సర్వనాశనం చేయవచ్చు.. లేకపోతే ఒప్పందం చేసుకోవచ్చు. డీల్ చేసుకోవడమనేది తెలివైన వ్యూహం. చర్చల విషయంలో వారు సీరియస్ గా ఉన్నంతమాత్రాన ఒప్పందం కుదురుతుందని చెప్పలేం. చివరకు ఏం జరుగుతుందో వేచి చూడాలి. ఇరాన్ ముందున్న రెండు మార్గాల్లో ఏదో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఒకటి అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం, లేకపోతే మరింత తీవ్రమైన సైనిక చర్యలను ఎదుర్కోవడం. ప్రస్తుతం వారు చాలా సీరియస్‌గా చర్చల్లో పాల్గొంటున్నారు. చర్చలు కొనసాగుతున్నందున దౌత్య పరిష్కారానికి అవకాశాన్ని పూర్తిగా మూసివేయలేదని ట్రంప్ పేర్కొన్నారు

ఇరాన్ పై భీకరదాడుల్ని పరిశీలిస్తున్నామని, దానిపై నిర్ణయం తీసుకుంటామని ఒక రోజు ముందు ట్రంప్ హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. వాటికి ఇరాన్ నుంచి కౌంటర్ వచ్చింది. అమెరికా బెదిరింపులకు తలొగ్గబోమని.. బలప్రయోగం, ఒత్తిడికి ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇరాన్‌కు ఆయుధాలు అమ్మవద్దని చైనా, రష్యాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు



ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా భీకర క్షిపణి దాడికి పాల్పడింది. ఈ దాడుల్లో కనీసం 10 మంది చనిపోగా, మరో 100 మంది వరకు గాయపడ్డారు. సెంట్రల్ కీవ్‌కు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ప్రైవేట్ రక్షణ ఉత్పత్తిదారుల ప్రతినిధుల సమావేశంపై శుక్రవారం రాత్రి ఈ దాడి జరిగిందని అధికారులు తెలిపారు. దాడి తీవ్రతకు చుట్టుపక్కలున్న 27 ఇళ్లు, 44 వాహనాలు కూడా ధ్వంసమయ్యాయన్నారు. ఇతర వివరాలను తెలిపేందుకు నిరాకరించారు. ప్రభుత్వం కూడా దాడి మీడియా కవరేజీపై ఆంక్షలు విధించింది. కాగా, రష్యా దాడుల ప్రమాదం ఉందని తెలిసీ ఆ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేయడంపై ఉక్రెయిన్ ప్రాసిక్యూటర్ జనరల్ రుస్లాన్ క్రవ్చంకో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై వేరుగా క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు.

ఇలా ఉండగా, సరిహద్దులకు 1,350 కిలోమీటర్ల దూరంలోని రష్యాలో ని కిరోవ్లో ఉన్న ఆయిల్ డిపోతోపాటు, మిలటరీ ప్లాంట్‌పైనా తాము డ్రోన్ దాడులు చేపట్టినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ చెప్పారు. దాడిలో ఆరుగురు చనిపోగా, 26 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

# మెరిసిన ఇషాన్, తిలక్

**రెండో టీ 20లో జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం - మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం**




జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే టీమిండియా 2-0తో కైవసం చేసుకుంది. హరారేలో శనివారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో భారత్ 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ బ్రయాన్ బెనెట్ (32) టాప్ స్కోరర్. మరుమాని (24), ర్యాన్ బర్ల్ (20), బ్రాడ్ ఎవాన్స్ (19), డియోన్ మైయర్స్ (12) పరుగులు చేశారు.

బ్యాటింగ్‌లో విఫలమైన అభిషేక్ శర్మ (8) బౌలింగ్‌లో మెరిశాడు. మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ప్రిన్స్ యాదవ్ 2, యశ్ ఠాకూర్ 2, రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. నామమాత్రపు మూడో టీ20 ఆదివారం జరగనుంది.

తొలుత భారత బ్యాటర్లలో ఇషాన్ కిషన్ (81, 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్ లు), తిలక్ వర్మ (60 నాటౌట్: 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (20), అభిషేక్ శర్మ (8) పరుగులు చేశారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (25) ఫర్వాలేదనిపించాడు.

వైభవ్ సూర్యవంశీ (20; 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) క్రీజులో ఉన్నంత సేపు చెలరేగాడు. అభిషేక్ శర్మ(8) మరోసారి విఫలమయ్యాడు. రింకు సింగ్(12) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. తిలక్ వర్మ, శివమ్ దూబె(6) నాటౌట్‌గా నిలిచారు. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని, నగరవ, బ్రయాన్ బెన్నెట్, న్యూమన్, బ్రాడ్ ఎవాన్స్ తలో వికెట్ పడగొట్టారు. ఇషాన్ కిషన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత్ సాధించిన తొలి టీ20 సిరీస్ ఇది. ఇంతకు ముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లను భారత్ చేజార్చుకున్న విషయం తెలిసిందే.

టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ తన ఫామ్ పై విమర్శలు చేస్తున్న వారికి బ్యాట్‌తోనే సమాధానమిచ్చాడు. రెండో టీ20లో తిలక్ విధ్వసంకర హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన తిలక్.. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి మైదానం నలుమూలల బౌండరీలు బాదుతూ, అభిమానులను అలరించాడు.



ఈ క్రమంలో తిలక్ కేవలం 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీ అందుకున్నాడు. అతడికి ఇది 9వ టీ20 హాఫ్ సెంచరీ. మొత్తంగా 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సి క్స్‌లతో 60 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇటీవల కాలంలో తిలక్ ఆట తీరుపై చాలా మంది మాజీలు విమర్శలు గుప్పించారు. ఈ ఇన్నింగ్స్‌తో విమర్శకులకు బ్యాట్‌తోనే తిలక్ బదులిచ్చినట్లయింది.

---



## కామన్వెల్త్ గేమ్స్‌లో
# భారత్‌కు తొలి పతకం

**- హెవీవెయిట్ పారా పవర్ లిఫ్టింగ్‌లో ఝుండూ కుమార్‌కు కాంస్యం**

ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. గ్లాస్గోలో జరిగిన హెవీవెయిట్ పారా పవర్ లిఫ్టింగ్ ఫైనల్లో భారత పారా అథ్లెట్ ఝుండూ కుమార్ కాంస్య పతకం సాధించి దేశానికి తొలి పతకాన్ని అందించాడు. 190 కిలోల బరువును ఎత్తిన ఝుండూ 130.9 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. దీంతో కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టికలో భారత్ బోణీ కొట్టింది. ఫైనల్లో తొలి ప్రయత్నంలో 181కిలోల బరువును సునాయాసంగా ఎత్తిన ఝుండూ కుమార్, రెండో ప్రయత్నంలో 190 కిలోలను లిఫ్ట్ చేశాడు. ఈ ప్రదర్శనతో కొంతసేపు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకంపై ఆశలు రేకెత్తించాడు. కానీ, చివరి ప్రయత్నంలో 196కిలోల బరువును ఎత్తేందుకు ప్రయత్నించి విఫలమవడంతో కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నైజీరియాకు చెందిన రిలువాన్ ఇద్రిస్ 132.8 పాయింట్లతో స్వర్ణ పతకం కైవసం చేసుకోగా, ఇంగ్లండ్‌కు చెందిన మాథ్యూ హార్డింగ్ 131.0 కిలోలతో రజత పతకం దక్కించుకున్నాడు. కేవలం 0.1 కిలో తేడాతో ఝుండూ రజత పతకాన్ని చేజార్చుకోవడం గమనార్హం. అయితే, అంతర్జాతీయ క్రీడోత్సవంలో పోడియంపైకి చేరి భారత జెండాను రెపరెపలాడించిన ఝుండూ ప్రయాణం.. నల్లేరుపై నడకేం కాదు. పుట్టుకతోనే వైకల్యం కాటేసినా.. దాన్ని ఎదిరించి ఇప్పుడు దేశానికి పతకం అందించాడు.

## ఝుండూ కుమార్‌కు ప్రధాని అభినందనలు

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన బీహార్‌కు చెందిన పారా అథ్లెట్ ఝుండూ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్ 2026లో హెవీవెయిట్ పారా పవర్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించిన ఝుండూ కుమార్ ప్రదర్శన అద్భుతం. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు. అపారమైన శక్తి, సంకల్పం, ఎన్నో ఏళ్ల క్రమశిక్షణతో కూడిన సాధనకు ఈ విజయం నిదర్శనం. ఎదురైన అన్ని సవాళ్లను అధిగమించి అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను నిలబెట్టారు. ఆయన విజయం కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# టీమిండియా వైఫల్యాలపై సమీక్ష సమీక్ష

**- బీసీసీఐ కార్యదర్శి సైకియా**

వచ్చే నెలలో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో ఆగస్టు 15 నుంచి రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. జులై 28న దీనికి సంబంధించిన భారత జట్టును ప్రకటిస్తామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. శ్రీలంక గడ్డపై జరగనున్న ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లకు స్పిన్ పరీక్ష ఎదురు కానుంది. ముఖ్యంగా టర్నింగ్ పిచ్‌లపై విదేశాల్లో ఇటీవల భారత బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ పర్యటన కీలకంగా మారింది. ఇటీవల ముగిసిన ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలపై ఆగస్ట్ మొదటి వారంలో బీసీసీఐ సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు కూడా సైకియా వెల్లడించారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో భారత జట్టు పరాజయాలు, ఆటతీరు, వ్యూహాలపై చర్చ



జరగనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం జట్టు సహాయక సిబ్బంది భవిష్యత్తుపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సహాయక బృందంలో కీలక సభ్యులైన ర్యాన్ టెన్, టీ దిలీప్‌ల ఒప్పందాలు ముగిశాయి. వీరి కొనసాగింపుపై బీసీసీఐ సమీక్ష సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేస్తున్న దిలీప్ గతంలో రాహుల్ ద్రవిడ్ కోచింగ్ బృందంలో భాగంగా ఉన్నారు. ప్రతి మ్యాచ్ అనంతరం అత్యుత్తమ ఫీల్డర్‌కు పతకం అందించే కార్యక్రమంతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. అయితే ఇటీవలి కాలంలో భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు తగ్గడంపై కూడా చర్చ జరుగుతోంది. బీసీసీఐ సమీక్ష సమావేశంలో జట్టు వైఫల్యాలకు కారణాలు, కోచింగ్ బృందం పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

# టైటిల్‌కు అడుగు దూరంలో అనాహత్

**- ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్ షిప్..**

**- 21 ఏళ్ల తరువాత తొలిసారి ఫైనల్ చేరిన భారత క్రీడాకారిణి**

ప్రపంచ స్క్వాష్ జూనియర్ చాంపియన్ షిప్‌లో భారత స్టార్ అనాహత్ సింగ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో అనాహత్ 3-1 (11-3, 8-11, 11-4, 11-6) తేడాతో మూడో సీడ్ బార్బ్ సమెహ్ (ఈజిప్ట్) పై విజయాన్ని అందుకుంది. తద్వారా 21 ఏళ్ల తర్వాత ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్ షిప్ ఫైనల్ చేరిన రెండో క్రీడాకారిణిగా అనాహత్ సింగ్ రికార్డులకెక్కింది.

2005లో జోష్నా చినప్ప ఈ టోర్నీలో ఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్ బెర్తు ఖరారు చేసుకున్న అనాహత్ ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్ షిప్‌లో వరుసగా రెండో ఏడాది కూడా పతకాన్ని ఖరారు చేసుకుంది. తద్వారా ఈ ఛాంపియన్ షిప్ చరిత్రలో రెండు పతకాలు నెగ్గిన తొలి భారతీయ స్క్వాష్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పనుంది. గతేడాది కైరోలో జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్ షిప్‌లో అనాహత్ సెమీ ఫైనల్లో ఓడిపోయి కాంస్యాన్ని సాధించింది.

తాజా మ్యాచ్ విషయానికొస్తే నాలుగు గేమ్‌ల పాటు జరిగిన మ్యాచ్లో అనాహత్ తొలి గేమ్ను 11-3తో గెలుచుకోగా, రెండో గేమ్‌ను మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. అయితే ఆ తర్వాత వరుసగా మూడు, నాలుగు గేముల్లో విజృంభించిన అనాహత్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

మ్యాచ్ విజయం అనంతరం అనాహత్ మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నా. బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో ఇదే బార్బ్‌ను ఎదుర్కొన్నా, అప్పుడు పరిస్థితులు నాకు కఠినంగా ఉన్నాయి. కానీ ఈసారి ఆ తప్పిదం చేయకూడదని మొదటి నుంచి గెలుపు కోసమే ప్రయత్నించాను. అయితే క్వార్టర్స్ లో నమోదు చేసిన ప్రదర్శనను ఇక్కడ పునరావృతం చేయడంలో విఫలమైనప్పటికీ సెమీస్‌లో విజయం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఫైనల్లో అడుగుపెట్టడం నా తల్లిదండ్రులను, కోచ్‌లకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. కానీ ఫైనల్ గెలిస్తేనే మరింత సంతోషకరమైన ముగింపు అని చెప్పింది.

ఫైనల్‌లో ఈజిప్ట్‌కు చెందిన రెండో సీడ్ ప్లేయర్ రుకయ్యా సలెమ్‌తో అనహత్ టైటిల్ పోరులో తలపడనుంది.



చైతన్య రథం
సినిమా
ఆదివారం 26 జూలై 2026 X




# ప్రమోషన్ల కోసమే రూ. 375 కోట్లు?

భారతీయ చలనచిత్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'.. ప్రమోషన్లకు ఒక భారీ పాన్ ఇండియా సినిమా తీసేందుకు సరిపడా బడ్జెట్‌ను కేటాయించారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా, దాదాపు రూ. 4000 కోట్ల భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా రూపుదిద్దుకుంటోంది. భగవాన్ శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, లంకేశ్వరుడిగా కన్నడ రాకింగ్ స్టార్ యష్ ఈ మహాకావ్యంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తుండగా, రెండవ భాగాన్ని వచ్చే ఏడాది దీపావళి వేడుకల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు ప్లాన్ చేశారు.

అయితే, అభిమానులు అంతగా వేచిచూస్తున్న ఈ చిత్ర ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా జూలై 24న విడుదల కావాల్సిన అధికారిక ట్రైలర్ అనుకోని రీతిలో వాయిదా పడింది. దీని వెనుక ఒక మైలురాయి వంటి అంతర్జాతీయ ఒప్పందం ఉంది. హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ సోనీ పిక్చర్స్ ఈ చిత్రం ప్రపంచవ్యాప్త పంపిణీ హక్కులను సొంతం చేసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం. అంతర్జాతీయ వేదికలపై అత్యున్నత హాలీవుడ్ ప్రాజెక్ట్‌ల స్థాయిలో ఈ సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేసే వ్యూహంలో భాగంగానే ట్రైలర్ విడుదలను తాత్కాలికంగా వాయిదా వేశారు.

ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఈ చిత్రం పబ్లిసిటీ బడ్జెట్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. కేవలం విదేశాల్లో ప్రమోషన్ల కోసమే సోనీ పిక్చర్స్ సుమారు రూ. 235 కోట్లను కేటాయిస్తుండగా, దానికి తోడుగా భారతీయ నిర్మాతలు మరొక రూ. 140 కోట్లను ప్రమోషన్ల కోసం జత చేయనున్నారట. అంటే ఒక్క పబ్లిసిటీ, గ్లోబల్ మార్కెటింగ్ కోసమే ఏకంగా రూ. 375 కోట్ల వరకు ఖర్చు చేయబోతున్నారు. అయితే, దీనిపై నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే గనుక నిజమైతే భారతీయ సినిమా చరిత్రలోనే ప్రమోషన్ల కోసం ఇంతటి భారీ బడ్జెట్‌ను ప్రత్యేకంగా కేటాయించడం ఇదే ప్రథమం, పైగా ఇది ఒక అరుదైన రికార్డ్‌గా నిలవనుంది.

ఇక ఈ మైథలాజికల్ సినిమాకు ఆస్కార్ విజేతలైన హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటం ఈ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కిస్తోంది. అత్యుత్తమ ఐమాక్స్ ఫార్మాట్, అత్యున్నత ప్రమాణాలు కలిగిన విజువల్ ఎఫెక్ట్స్, కన్నుల పండువైన ప్రొడక్షన్ విలువలతో ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ప్రపంచవ్యాప్త సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ ప్రమోషన్ స్ట్రాటజీలో భాగంగా కొత్త ట్రైలర్ విడుదల తేదీ కోసం ఇప్పుడు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# 'ఆదర్శ కుటుంబం' సభ్యులు..

వెంకటేశ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం. 47. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'ఆదర్శ కుటుంబం' ప్రపంచాన్ని ఈ నెల 27న ప్రేక్షకులకు పరిచయం చేయడానికి చిత్ర బృందం సిద్ధమైంది. ఈ సందర్భంగా కీలక నటులు ఏయే పాత్రల్లో కనిపించనున్నారో తెలియజేసింది.

ఇందులో చిట్టిబాబు అనే పాత్రలో ఇద్దరు బిడ్డల తండ్రిగా వెంకటేశ్ నటిస్తున్నారు. ఆయన భార్య స్వర్ణగా శ్రీనిధి శెట్టి, కూతురు సంపూర్ణగా యువిన పార్వతి, కొడుకు శర్వాగా రాజ్ ప్రజ్వల్ నటిస్తున్నారు. జులై 27న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. అక్టోబరు 2న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు.

కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో వెంకటేశ్ మధ్యతరగతి కుటుంబ పెద్దగా కనిపించనున్నారు. గతంలో వెంకటేష్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్, 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ను అందించారు. వీరిద్దరి కాంబినేషన్లో సినిమాకోసం ఎదురు చూసిన ప్రేక్షకులకు 'ఆదర్శ కుటుంబం'తో ఆ కల నెరవేరనుంది.

# నారా రోహిత్.. 'సౌండ్ ఇంజినీర్'



ప్రస్తుతం కథానాయకుడు నారా రోహిత్ జోరుమీదున్నారు. ఒకప్పుడు ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఏదో కొత్తదనం ఉందనే భావన ప్రేక్షకులకు కలిగేది. వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకుని అలరించేవారు. అయితే, కొంతకాలం విరామం తీసుకున్న నారా రోహిత్ గతేడాది 'భైరవం', 'సుందరకాండ' చిత్రాలతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చారు. ఇప్పుడు మరోసారి వరుస చిత్రాలతో అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాల కబుర్లు పంచుకున్నారు. రామ్ గన్నీ దర్శకత్వంలో రోహిత్ ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి 'కపాలి' అనే టైటిల్‌తో ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. పురాణాంశాలతో నిండిన సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది.

ఇక వెంకటేశ్–త్రివిక్రమ్ కాంబినేషన్లో రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47'లోనూ నారా రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా లుక్‌ను కూడా చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ శనివారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. దీంతో పాటు, చినిమిల్లి మణికుమార్ దర్శకత్వంలో ఓ వైవిధ్యమైన కథలో నారా రోహిత్ మెరవనున్నారు. ఈ సినిమాకు 'సౌండ్ ఇంజినీర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. నయన్ సారిక, నరేశ్, రోహిణి, అజయ్, వెన్నెల కిషోర్, సుదర్శన్, బ్రహ్మాజీ, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మంచి పాత్రలకు తమిళమే సరైన చోటు..

మంచిపాత్రలకు తమిళ సినీ పరిశ్రమ సరైన చోటు అని నటి నిధి అగర్వాల్ అన్నారు. ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కొత్త సినిమాలను అంగీకరించటంలో తొందర పడటం లేదన్నారు. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' తర్వాత తమిళ సినిమా చేయలేదని, సరైన ప్రాజెక్ట్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు. మంచి దర్శకులతో అర్థవంతమైన పాత్రలు ఉన్న సినిమాలు చేయాలనుకుంటున్నాను. అలాంటి పాత్రలకు తమిళ ఇండస్ట్రీ సరైన చోటు. నా జీవితంలో దేనికీ నేను తొందరపడను. పెళ్లి విషయంలో కూడా అంతే. మంచి ప్రాజెక్టు వస్తే.. సినిమాలు చేస్తాను. 'హరి హర వీరమల్లు', 'ది రాజా సాబ్ సినిమాల్లో స్టార్లతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా.

ప్రస్తుతం తెలుగు, హిందీ సినిమాలతో బిజీగా ఉన్నాను. దీంతో తమిళంలో నటించడం మిస్ అవుతున్నా. నాది చాలా సున్నితమైన మనస్తత్వం. అందుకే భావోద్వేగాలు ఎక్కువగా బయటపెట్టను. వృత్తిపరంగా బాగా కష్టపడతాను. ఇతర విషయాలకొస్తే అత్యంత సోమరిని. ప్రస్తుతం రెండు ప్రాజెక్టుల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఇంకా ఫైనల్ చేయలేదని నిధి తెలిపారు. ఇక, ప్రస్తుతం ఆమె 'మిరాయ్' పార్ట్–2, హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్'లో కనిపించనున్నారు.



# సూర్య పాడిన పాట..'ది వెడ్డింగ్ సాంగ్'

తమిళ టాప్ హీరో సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర ప్రచార కార్యక్రమాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా 'ది వెడ్డింగ్ సాంగ్' లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. నటుడు సూర్య స్వయంగా ఈ పాటను పాడటం విశేషం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్, సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

